అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
శుక్రవారం 21 ఏప్రిల్ 2023



నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో. ఉదయం 9:00 గంటలకు పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడానికి ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు పీఏసీఎస్ చైర్మెన్ మొగలగాని మల్లేశం గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఎంపీపీ, జడ్పీటీసీలు,మార్కెట్ కమిటీ ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్, డైరెక్టర్ లు,సింగిల్ విండో డైరెక్టర్ లు, మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్, కాన్సిలర్లు, సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, రైతు సమన్వయ సమితి కమిటీ అధ్యక్షులు,రైతులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	41.0	24.0
సూర్యాపేట	40.0	30.2
యాదాద్రిభువనగిరి	42.2	31.2



బీజేపీ హఠావ్ భారత్ బచావ్

- మోడీ తీరుపై దేశావ్యాప్తంగా పదునెక్కుతున్న రణ నినాదం
- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-దామరచర్ల

మోడీ ప్రభుత్వాన్ని ఇక భరించకూడదని ప్రజానీకం చాలా స్పష్టమైన నిర్ణయానికి వచ్చారని, బీజేపీ హఠావ్...భారత్ బచావ్ అని దేశం వ్యాప్తంగా పోరాట రణ నినాదం పద్దునేక్కి దూసుకొని వస్తుందని, ఆ పోరాటంలో ప్రజలు భాగస్వాములు కావాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. దామరచర్ల సీపీఐ(ఎం) కార్యాలయంలో గురువారం నిర్వహించిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దేశంలో బ్రిటీష్ తరహ పాలన సాగుతోందని చెప్పారు. ప్రజల కష్టార్జితంతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను, కంపెనీలను, ప్రజల ఆస్తులన్నీ ప్రయివేటు వ్యక్తుల చేతుల్లో పెట్టేందుకు మోదీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని చెప్పారు. ఇందు కోసం ఎసెట్ మానిట్కెజేషన్‌పై వుల్కెన్‌ను తీసుకొచ్చిందన్నారు. దేశంలోని 400 రైల్వేట్కెన్లు, 100 రైళు విమానాశ్రయాలు, చమురు పైపుల్కెన్లు, జాతీయ రహదారులు, అమ్మకానికి పెట్టినట్లు చెప్పారు. దేశంలో సామాన్య, మధ్యతరగతి పేద వర్గాలు బతకలేని పరిస్థితులు వచ్చయన్నారు. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఉప్పు, పప్పు, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు హద్దులు లేకుండా పోయిందని తెలిపారు. విద్యుత్ సవరణ చట్టం పేరుతో చీకట్లను నింపుతోందనీ పేర్కొన్నారు. ఉపాధి అవకాశాలు పూర్తిగా లేకుండా పోయాయనీ బ్యాంకింగ్ రంగాన్ని సర్వనాశనం చేసే దిశగా అడుగులు వేస్తోందనీ ఆరోపించారు. మోదీ పాలనలోని ఈ లోపాలపై చర్చ జరుతుందనే భావన కలిగినప్పుడల్లా మందిర్, మసీదు, హిందూ, ముస్లిం అంటూ తమ మతతత్వ అమ్ముల పొదిలోని అస్త్రాలను ప్రయోగిస్తూ ప్రజల మధ్య మత చిచ్చు పెడుతోందన్నారు. మోదీ అధికారాని వాడవాడలా చర్చకు పెట్టడం ద్వారా బీజేపీ హఠావ్...దేశ్ బచావ్ అనే నినాదాన్ని మారుమోగించాలని సీపీఐ(ఎం) శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, వినోద్ నాయక్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పాపానాయక్, ఎర్ర నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు, కందుకూరు రమేష్, నాయకులు కోటిరెడ్డి, బాల సైదులు, శ్రీను నాయక్, ఖాజా మొయినుద్దీన్, వెంకటరెడ్డి, గోపి, మట్టారెడ్డి, విజయ్, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదోడి ఫ్రిజ్

- వేసవిలో మట్టికుండలకు భలే గిరాకీ
- ఫ్రిజ్ నీటి కంటే కుండ నీళ్లే శ్రేయస్కారం



నవతెలంగాణ -నల్లగొండ

ఎండాకాలం వచ్చిందటే చాలు దహాన్ని తీర్చుకునేందుకు ప్రజలు చల్లనీటి కోసం తహతహలాడుతుంటారు. తాగునీటి కొరకు పడరాని పాట్లు పడుతుంటారు. ఉన్నోళ్లు ఎంత డబ్బైన పర్వాలేదంటూ ఫ్రీజులను కొని తమ దహార్తిని తీర్చుకుంటారు. ఇక ఫ్రీజులు కొనలేని మధ్యతరగతి కుటుంబాల పేదోడికి మట్టి కుండే దహర్తి తీరుస్తూ ప్రాణ నేస్తం అవుతుంది. రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రత్తలతో ఎండతాపానికి తట్టుకోలే తల్లడిల్లిపోతున్న తరుణంలో పేదోడి ఫ్రిజ్‌గా మట్టికుండ దహర్తీని తీరుస్తుంది. కుండలకు వేసవిలో చాలా డిమాండ్ ఉంటుంది. ప్రతి పేదవాడి ఇంట్లో మంచినీటి కుండ దర్శనమిస్తుంది.



వన్నె తగ్గని కుమ్మరి కుండ

ప్రస్తుతం పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో మార్కెట్‌లోకి వివిధ రకాల ఫ్రిజ్‌లు వస్తున్నాయి. ఫ్రిజ్‌లు ఎన్ని రకాలు వచ్చినా కమ్మరి చేతిలో పురుడుపోసుకున్న గరీబోడి ఫ్రిజ్‌కు మాత్రం ఎండకాలంలో ఏ మాత్రం డిమాండ్ తగ్గడం లేదు. కుండలకు అవరమయ్యే ఒండ్రు మట్టిని చెరువుల నుంచి తీసుకోచ్చి మట్టిని ఆధారంగా కుమ్మరులు నల్లకుండలు, ఎర్రకుండలు తయారు చేస్తారు. ఇలా తయారు చేసిన కుండలను వివిధ మార్కెట్లో, అంగట్లో విక్రయిస్తారు. ఇప్పటికి పల్లెటూళ్లలో అక్కడక్కడ మట్టి పాత్రల్లోనే వంటలు చేసుకునే చేసుకుంటున్నారు.

మార్కెట్లో భలే గిరాకీ

వేసవి వచ్చిందంటే చాలు మార్కెట్లో మట్టికుండలకు భలే గిరాకీ ఉంటుంంది. మండుటెండల్లో తిరిగేవాళ్లు నీడ కోసం ఎలా పరితపిస్తారో, దహార్తిని తీర్చే చల్లని కుండలను కొనుగోలు చేయడానికి ప్రజలు అలాగే తపిస్తుంటారు. కుండలను వివిధ సైజులు, ఆకృతులను బట్టి కుండల ధరలు ఉంటాయి. ప్రస్తుతం మార్కెట్లో రూ.50 నుంచి రూ.500 వరకు కుండలు లభిస్తున్నాయి. ఎండలు దంచికొడుతుండడంతో కుండలను కొనేందుకు ప్రజలు ఉత్సాహన్ని చూపుతూ, భగభగ మండే సూర్య తాపానికి చల్లని నీటి కోసం కుండలవైపు మొగ్గు చూపుతున్నారు. స్వచ్ఛమైన చల్లటి నీటిని ఇచ్చే కుండలను వాడితే ఆరోగ్యానికి మంచిదని వైద్యులు సైతం పేర్కొనడం విశేషం.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి

- వాడవాడలా మేడే వారోత్సవాలు నిర్వహించాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్



నవతెలంగాణ-మిర్యాలగూడ

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మికవర్గం పోరాటాలకు సిద్ధం కావాలని, కార్మికుల పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానం రద్దు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రత్యామ్నాయ సాంస్కృతిక విధానాన్ని తీసుకువచ్చి వాడవాడలో ఘనంగా మేడేలు నిర్వహించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ కార్మికులకు పిలుపునిచ్చారు. సీఐటీయూ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ అధ్యక్షతన మిర్యాలగూడ పట్టణంలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో బీజేపీ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను రద్దు చేస్తూ కార్పొరేట్ విధానాలకు అనుకూలంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. మతోన్మాద విధానాలను పాఠ్యాంశాల్లో చెప్పించి స్వాతంత్ర పోరాట యోధుల చరిత్రను కనుమరుగు చేసేది విధానాలు అవలంబిస్తుందని తెలిపారు. దేశంలో నిత్యవసర వస్తువుల ధరలు అదుపు చేయడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఐకేపీ,వీఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మే1 నుండి సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం మే30 వరకు బీజేపీ మతోన్మాద విధానాలపై యూనియన్, మండల, జిల్లా స్థాయిలలో సెమినార్లు, కరపత్రాలు, సభలు, సమావేశాలు నిర్వహించి విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు.

సీఐటీయూ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ మే 1 నుండి 7 వరకు మేడే వారోత్సవాలు నిర్వహించాలని, వారోత్సవాలలో అమరవీరుల ఫోటోలతో సభలు ర్యాలీలు నిర్వహించాలన్నారు. వివిధ యూనియన్ల కార్మిక సంఘాలతో నిర్వహణ కమిటీలు వేసుకొని సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, ఆటలు, బతుకమ్మలు, బోనాలు వివిధ కళారూపాలు నిర్వహించి ప్రత్యామ్నాయ సంస్కృతిని ప్రజలకు కార్మిక వర్గానికి నేర్పాలని పిలుపునిచ్చారు. నిరవధిక సమ్మె చేస్తున్న వీవోఏలకు జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ ప్రత్యక్షంగా అన్ని మండలాలకు వెళ్లి కార్మికులకు భరోసా కల్పించాలని నిర్ణయించారు. మే 29న హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని హైదరాబాద్‌లో రాష్ట్ర లేబర్ కమిషన్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, పీ. ప్రమీల, జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణాచారి, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, అవుత సైదులు, నారబోయిన శ్రీనివాస్, సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, నల్ల వెంకటయ్య, ఏర్పుల యాదయ్య, కానుగు లింగస్వామి, జిల్లా కమిటీ సభ్యులు, మండల కన్వీనర్లు తిరుపతి రామ్మూర్తి, బొందు పార్వతి, భీమగాని గణేష్, రామచంద్రం, వేణుధర్‌రెడ్డి, బాబు నాయక్, దయానంద్, పోలే సత్యనారాయణ, నలపరాజు సైదులు, నర్సారెడ్డి, ఆదిమల్ల సుధీర్, సలివోజు సైదాచారి, సుందర్, వివిధ యూనియన్ నాయకులు ఉమామహేశ్వరి, భూలక్ష్మి ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

- దేశంలోనే అధికారికంగా నిర్వహించే ధీశాలి సీఎం కేసీఆర్
- ఇఫ్తార్ విందులో మంత్రి జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటగండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మదీనా మసీదులో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉప వాస దీక్ష విడిపించారు. సర్వమత సారం ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. బతుకమ్మ, రంజాన్,క్రిస్మస్ లను యావత్ భారత దేశంలోనే అధికారికంగా నిర్మావహించే ధీశాలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, ఎస్పీ కే.అపూర్వరావ్, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, గ్రంధాలయ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున రెడ్డి, ముస్లిం మత పెద్దలు, మౌలానా బషీర్, కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్, దయాకర్, ఖయ్యూమ్ బేగ్, ఫరిద్, జమాల్, పార్టీ రాష్ట్ర నాయకులు నిరంజన్ వలి తదితరులు పాల్గొన్నారు.

29న లేబర్ కమిషనర్ అఫీస్ ఎదుట ధర్నా

- అల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు భూక్యా శ్రీనివాస్



నవతెలంగాణ-సూర్యాపేట

హమాలీ కార్మికులకు భవన నిర్మాణ కార్మికుల వలే సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 29 న హైదరాబాద్ లోని రాష్ట్ర లేబర్ కార్యాలయం ముందూ జరిగే ఒక్క రోజు ధర్నాలో హమాలీలు అందరు పాల్గొనాలని ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడుభూక్యా శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన ఆ ఫెడరేషన్ జిల్లా సదస్సు లో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల మంది వివిధ రకాల ప్రభుత్వ ప్రైవేట్ పరిశ్రమలలో పని చేసే హమాలీలు పనీ చేస్తూ కోట్లాది రూపాయల ఆదాయాన్ని తెస్తున్న కానీ హమాలీల సంక్షేమం గురించి పట్టి నట్లు పాలకులకు లేదన్నారు. 50 కేజీలు మించి హమాలీలతో బరువులు మోయావద్దని ఐ.ఎల్.ఓ తీర్మానం చేసినప్పటికీ అదిక భరువులు మోయించటం వల్ల అనేక రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. కానీ హమాలీ ల కుటుంబాల పట్ల జాలీ లేక పోవడం అన్యాయమన్నారు. హమాలీలకు 50 కేజిలకు మించిన బరువును నిషేధించాలని పేర్కొన్నారు. అదేవిధంగా పని గంటలు, పని భద్రత, గుర్తింపు కార్డులు, పని భద్రత, కనీస వేతనాలు, పిఎఫ్, ఇ ఎస్ ఐ సౌకర్యం, పెన్షన్ వంటి చట్ట బద్ద హక్కులు కల్పించాలని కోరారు.ఆ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రము లోని బీజేపీ ప్రభుత్వము పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడులు గా మార్చి కార్పొరేట్ వర్గాలకు లాభాలు తెచ్చే విధానాలూ అమలు జరుపుతుందని విమర్శించారు.అంతర్జతీయంగా జరుగుతున్న కార్మిక దినోత్సవం మే 1 వ తేదిన వాడవాడలా సీఐటీయూ జెండాలు ఎగుర వేయాలన్నారు.ఈ సదస్సులో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు, మామిడి సుందరయ్య, రణపంగ కృష్ణ, యతకుల వెంకన్న, సాయి కుమార్, విజయ్ రెడ్డీ, వెంకన్న, శ్రీను,అబ్బయ్య, రాజూ, ఎల్లయ్య, సైదా చారి,వెంకట 5రెడ్డీ, వీరయ్యసత్యనారాయణ, వజ్జే సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

నర్సరీని సందర్శించిన కలెక్టర్

- పంచాయతీ సెక్రెటరీపై కలెక్టర్ ఆగ్రహం



నవతెలంగాణ -సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేట మండలంలోని టేకుమట్ల గ్రామంలోని నర్సరీని గురువారం కలెక్టర్ ఎస్.వెంకట్రావు సందర్శించారు. నర్సరీలో 60 శాతం(జర్మినేషన్) విత్తనోత్పత్తి లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్ పంచాయతీ సెక్రెటరీ నరసింహారావు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సరీ లో ఉన్న మొక్కలకు వాటరింగ్ చేయకపోవడంపై, నర్సరీ నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించిన ఫీల్డ్ అసిస్టెంట్ యాదయ్య పై శాఖ పరమైన చర్యలు తీసుకోవలసిందిగా డీపీఓను ఆదేశించారు. పక్కనే ఉన్న పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు. ఆ ప్రాంతమంతా అపరిశుభ్రంగా ఉండి మొక్కలకు నీరు పెట్టకపోవడంపై కలెక్టర్ పంచాయతీ సెక్రెటరీ నరసింహారావు మందలించారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తున్నందుకు పంచాయతీ సెక్రెటరీ షోకాజ్ నోటీస్ ఇవ్వవలసిందిగా డీపీఓను ఆదేశించారు. మండల స్పెషల్ ఆఫీసర్లు అభివృద్ధిపనుల నిరంతర పర్యవేక్షణ చేయాలని నర్సరీలను ఆకస్మికంగా సందర్శించి నివేదిక అందజేయాలని తెలిపారు. ముందుగా టేకుమట్ల గ్రామ రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యాన్ని ,తేమ శాతాన్ని మిషన్ పరిశీలించారు. పీఏసీఎస్ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ట్యాబ్లో ఎంట్రీ చేశారా లేదా అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ కోసంమండల, డివిజన్, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఓ యాదయ్య, తహసీల్దార్ ఎంకన్న, ఏవో జానీ మియా, పిఎసిఎస్ సెక్రటరీ వాసు, సిబ్బంది పాల్గొన్నారు.



ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేయాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని, ప్రభుత్వం రైతులకు అందించే లబ్దిని నెరవేర్చాలని కలెక్టర్ పమేలా సత్పతి మిల్లర్ల ప్రతినిధులకు సూచించారు. గురువారం కలెక్టరేటు సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో మిల్లర్లు ధాన్యం అన్ లోడ్ చేసుకునే అంశాలపై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుత అవసరమైన చోట హమాలీలను ఎక్కువ సంఖ్యలో నియమించుకోవాలని, ధాన్యం దిగుమతి కాగానే సంబంధిత ట్రక్ చిట్స్ ఒపిఎంఎస్ లో అప్లోడ్ చేయాలన్నారు. తద్వారా రైతులకు సకాలంలో డబ్బులు వారి ఖాతాలలో జమ అయ్యేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ధృవీకరించిన ధాన్యం క్వాలిటీని పరిగణలోనికి తీసుకోవాలన్నారు. ధాన్యం దిగుమతి కోసం క్లోజ్డ్ ప్లేస్ గోదామ్ ముందస్తుగా అనుమతి తీసుకోవాలని, ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ యాసంగి 2022-23 కోసం ఏయేమిల్లర్లు పాల్గొంటారో ఆ మిల్లుల వివరాలు మిల్లర్ల అసోసియేషన్ రాత పూర్వకంగా ఇవ్వాలన్నారు. గత ఖరీఫ్ 2021-22 లో 100 శాతం, రబీ 2021- 22 లో 97 శాతం కస్టమ్ మిల్లింగ్ రైస్ సిఎంఆర్ సాధించి రాష్ట్రంలో జిల్లాను రెండవ స్థానంలో నిలిపినందుకు మిల్లర్లను, అధికారులను జిల్లా కలెక్టరు అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టరు డి శ్రీనివాసరెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మందడి ఉపేందర్ రెడ్డి, సివిల్ సప్లయ్ డిఎం గోపీకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, జిల్లా సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా మిల్లర్ల అసోసియేషన్ కార్యదర్శి పసునూరి నాగభూషణం, కోశాధికారి వెంకటేశం, ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం

- మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ - చౌటుప్పల్‌రూరల్

మునుగోడు ఉప ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని కాట్రేవు, నేలపట్ల గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామనే మాటకు కట్టుబడిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా మునుగోడులో అభివృద్ధి కుంటుపడిందని, ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ ను గెలిపించడంతో అభివృద్ధి కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, సర్పంచులు బచ్చా రామకృష్ణ, చౌటా వేణు, ఎంపీటీసీ తడక పారిజాత, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిరికటి నిరంజన్, యేసయ్య మార్కెట్ మాజీ చైర్మెన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మెన్ కప్పల శ్రీనివాస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



పేదలకు అండగా ఉంటా

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పేద ప్రజలకు అండగా ఉంటానని మున్సిపల్ మాజీ చైర్మెన్ వడ్త్యా దేవేందర్‌నాయక్ అన్నారు. గురువారం పట్టణకేంద్రంలోని జనప్రియ ఫంక్షన్‌హాల్‌లో వీడీఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 125మంది ముస్లిం కుటుంబాలకు రంజాన్‌పండుగ సందర్భంగా 16రకాల వస్తువులతో కూడిన రూ.వెయ్యి విలువగల సరుకులను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడులు కుంబం శ్రీనివాస్‌గౌడ్, రైతు బంధు మండల అధ్యక్షుడు కె.లింగారెడ్డి, జెడ్పీటీసీసలహాదారుడు యుగేందర్‌రెడ్డి, నాయని మాధవరెడ్డి, గుమ్మడివెల్లి సర్పంచ్ గుండెబోయిన లింగంయాదవ్, మాడుగుల యాదగిరి , ముస్లిం మతపెద్దలు ఎండి.తలాక్ పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి కృషి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ముస్లింల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ నల్లమోతు సిద్దార్థ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ మాక్దుం పాషా, జిల్లా నాయకులు మదర్ బాబా అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడారు. ముస్లింల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలు తీసుకొచ్చిందన్నారు. అన్ని రంగాల్లో ముస్లింలు అభివృద్ధి చెందుదుకు చేయూత నిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే భాస్కర్‌రావు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మహమ్మద్ ఇలియజ్, జావిద్, సలీం, బీఆర్ఎస్ నాయకులు ఎండీ. ఖాదర్, ఫహిమొద్దీన్, మాజిద్, ఖాజా మైనొద్దీన్, ఎస్‌కే. జాని, రహమాన్ ఖాన్, ఎండీ. హాబీబ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-చండూర్

చండూర్ మండలంలోని బంగారిగడ్డ కు చెందిన షేక్ గౌస్ మియాకు మంజూరైన రూ.44,000 సీఎం సహాయనిది చెక్కును గురువారం బంగారిగడ్డ గ్రామంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అందజేశారు. ఆయన వెంట కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.



పబ్లిక్ రీడింగ్ రూమ్ పనుల పరిశీలన



నవతెలంగాణ - భువనగిరి

మున్సిపాలిటీ పరిధిలోని సింగన్నగూడెంలోని పబ్లిక్ రీడింగ్ రూమ్ పనులను గురువారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి పరిశీలించారు. పెయింటింగ్, ఫినిషింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని, జిల్లా గ్రంథాలయం సెక్రెటరీతో మాట్లాడి పుస్తకాలను తెప్పించాలని ఆదేశించారు. అన్ని రకాల పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తక మెటీరియల్ అందుబాటులో వుంచాలని ఆదేశించారు. రీడింగ్ రూములు త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి అండాళును ఆదేశించారు.

కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణంలోని ఫర్ బాయిల్డ్ రైస్ మిల్లులు, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఐకేపీ కేంద్రాలు కొనుగోలు చేసి ఎగుమతి కాకుండా ఉన్న ధాన్యాన్ని చూసి వెంటనే లారీల కోసం ఫోన్ చేశారు. ఇప్పటివరకు ఐకేపీ ఆధ్వర్యంలో సుమారు 11 వేల క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేశారని తెలిపారు. కొనుగోలను ముమ్మరం చేయాలని రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఆయన వెంట తహసిల్దార్ ప్రసాద్, డీపీఎం మోహన్‌రెడ్డి, ఏపీఎం ప్రభాకర్, సీసీలు ఉన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

ఆలయ నిర్మాణానికి ఆర్థిక విరాళం

నవతెలంగాణ-నల్లగొండరూరల్



నల్లగొండ మండలం కొత్తపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించే గంగాదేవమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఆర్‌కేఎస్ ఫౌండేషన్ ద్వారా రూ.1,10,116 భారీ ఆర్థిక సాయాన్ని గురువారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మెన్ పిల్లి రామరాజు యాదవ్ అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నక్క సైదులు, మాజీ ఎంపీటీసీ నక్క యాదయ్య, నక్క పెద్ద వెంకన్న, నక్క సైదులు, నక్క ఎల్లయ్య, పగిడి వెంకన్న, నక్క వినయ్, నక్క కేశవులు, మనిమద్దె స్వామి, పుట్టపాక శంకర్, పగిడి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సీఎం చొరవ చూపాలి

- వీఓఏ సమ్మెకు జూలకంటి మద్దతు

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ

వీఓఏల సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చొరవ చూపాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సమస్యలను పరిష్కరించాలని వీఓఏలు చేపట్టిన సమ్మె గురువారం నాలుగో రోజుకు చేరుకుంది. సమ్మెకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మద్దతు తెలిపి మాట్లాడారు. వీఓఏల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చొరవచుపాలన్నారు. తెలంగాణలో ఉన్న గ్రామాలలో సేవ చేస్తున్న వీఓఏల కృషిని వెంటనే ప్రభుత్వం గుర్తించి, వారి సేవలను క్రమబద్ధీకరించి, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో వారి సేవలు అనిర్వచనీయమని అటువంటి వారికి ప్రభుత్వం తక్షణమే వైద్య సహాయం కింద వైద్య ఆరోగ్య భీమా కలిగించాలని పేర్కొన్నారు. పని భారాన్ని తగ్గించి వారికి సెర్ప్ ద్వారా గుర్తింపు కార్డులను తక్షణమే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్, వసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు, మండల అధ్యక్షులు కందుకూరి రమేష్, వీఓఏల బాధ్యులు కే. లక్ష్మి కే.చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మర్రిగూడ మండల కేంద్రంలో ఐకేపీ, వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాలుగవ రోజుకు చేరుకుంది. వీఓఎలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని, తమ డిమాండ్‌లను నేరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఓఏల సంఘం అధ్యక్ష కార్యదర్శులు చంద్రకళ, మంజుల, కోశాధికారి పద్మ, జ్యోతి, సుమలత, విజయ, సునంద, భాగ్యలక్ష్మి, కరుణ, భారతమ్మ, కల్పన, శోభ, అనిత, యాదమ్మ శాంతి, సిరియాల, యాదిరెడ్డి, పురుషోత్తం, భీంజి, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : వీఓఏలు న్యాయమైన డిమాండ్లను, ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని గత నాలుగు రోజులుగా నాంపల్లి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న ఐకెపి గ్రామ సంఘం సహాయకులకు గురువారం బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాంపల్లి మండల అధ్యక్షులు పల్లేటి వినోద్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నాంపల్లి మండల ఉపాధ్యక్షుడు జిల్లగోని మహేష్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి సైదులు, పసునూరు గ్రామ అధ్యక్షుడు వంశీ, బీఎస్పీ నాయకులు ప్రవీణ్ యాదవ్, రమేశ్ , సాయి, ఆనంద్, సైదా బేగం వివిధ గ్రామాల వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : వీఓఏల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని ఐకేపీ, వీఓఏల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు పీ.యాదగిరి, మానుక అహల్యఅన్నారు. గురువారం చండూరు మండల వీఓఏల నిరవధిక సమ్మెనాలుగవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, ఆ సంఘం అధ్యక్షులు యాదగిరి, మానుక అహల్య, పెండ్యాల లలిత, మిట్టపల్లి అరుణ, లెంకల రాణి, బోయపల్లి అమృత, దొంత గోని శశికళ, జక్కలి యాదమ్మ,, ఇడెం పుష్ప కుమారి, తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు సీపీఐ(ఎం) మద్దతు

చిట్యాలటౌన్ : వీవోఏల సమస్యలు పరిష్కరించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలో గత నాలుగు రోజులుగా ఐకెపి, వివోఏలు చేస్తున్న సమ్మెకు గురువారం వారు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎదుల్ల లక్ష్మి, గుడిసె సువర్ణ, నాయకులు పాకాల సత్యనారాయణ, వనజ కుమారి, గుడిసె పద్మ, దేశపాక సత్తమ్మ, వడ్డెగాని విజయ, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఖాతాల్లో డబ్బులు వెంటనే జమచేయాలి

- గోనె సంచుల సమస్యను నివారించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో అమ్ముకున్న ధాన్యానికి వెంటనే రైతు ఖాతాలలో డబ్బులను జమ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని గూడపూర్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీపీఐ(ఎం) మునుగోడు నాయకులతో కలిసి పరిశీలించారు. పీఏసీఎస్ అకౌంటెంట్ నన్నూరి రెడ్డిని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని వసతులు, సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా బండ శ్రీశైలం మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు గోనె సంచుల సమస్యను నివారించాలని సూచించారు. కొన్ని కొనుగోలు కేంద్రాల వద్ద మంచినీరు లేకపోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాల వద్ద మంచినీటిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మిర్యాల భరత్, మండల కమిటీ సభ్యులు పగడాల కాంతయ్య, సాగర్ల మల్లేష్, వేముల లింగస్వామి, నారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

- జాప్యం లేకుండా ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి సబంధిత అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ పలు ఐకేపీ, ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత అధికారులతో కలిసి తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో వేసవి దృష్ట్యా త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు, నీడ వసతి కల్పించాలని ఆదేశించారు. ఐకేపీ, వడ్ల కొనుగోలు కేంద్రాల్లో ఎంత మంది రైతులు ఎంత పరిమాణం లో వడ్లు తీసుకు వచ్చారు.కొనుగోలు చేసిన వడ్ల పరిమాణం,మిల్లులకు తరలింపు తదితర విషయాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో కనుగోలుకు కావాల్సిన అన్ని సౌకర్యాలు, వసతులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం బాలాజీ రైస్ మిల్లును కలెక్టర్ తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన లారీల నుండి ధాన్యంను మిల్లర్‌లు జాప్యం లేకుండా దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. ప్రతి మిల్లు పాయింట్ వద్ద ధాన్యం అన్ లోడింగ్ పరిశీలనకు సిబ్బంది ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఐకేపీ 121 కేంద్రాలు, పీఏసీఎస్114 కేంద్రాలు మొత్తం 235 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 45,068 మెట్రిక్ టన్నుల ధాన్యం 5,248 మంది రైతుల నుండి కొనుగోలు చేసినట్లు, 41,677 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు రవాణా చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల డీఎం నాగేశ్వర్‌రావు, డీఆర్‌డీఓ కాళిందిని, నల్లగొండ ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్



ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల డిమాండ్ చేశారు. గురువారం మండలంలో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి వసతులు లేవన్నారు. మండుతున్న ఎండలకు రైతులు తాళలేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాల వద్ద చలువ పందిర్లు, తాగునీరు ఏర్పాటు చేయాలని కోరారు. వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి హామీ ప్రకారం కొనుగోలు కేంద్రాల వద్ద రూ.5కే మధ్యాహ్న భోజన కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. హమాలి చార్జీలను ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు పాటి వెంకట రంగారెడ్డి, మండల కార్యదర్శి మర్రి వెంకటయ్య, స్వరూప, వెంకట్ గౌడ్, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.



రంజాన్ మత సామరయానికి ప్రతీక

మాజీ ఎమ్మెల్యే జూలకంటి

నవతెలంగాణ-దామరచర్ల

రంజాన్ మతసామరస్యానికి ప్రతికని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. దామరచర్ల మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ముస్లింలకు గురువారం ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలో వుంటూ అల్లా కృప కోసం ప్రార్థనలు చేస్తారన్నారు. శాంతి, సామరస్యానికి ముస్లింలు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. బీజేపీ మనుషుల మధ్య విద్వేషాలు సృష్టించి మతాల పేరిట విడగొట్టి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తుందని ఆరోపించారు. లౌకిక ప్రజాస్వామ్యంలో అన్ని మతాలవారు స్వేచ్ఛగా జీవించే హక్కు ఉందని కానీ కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. ప్రతి ఒక్క ముస్లిం ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వినోద్ , పాపా నాయక్ ,దయానంద్ ,సుబాని ,ఖాజా మొయినుద్దీన్ ,ఆయుబ్ ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

కార్మికులను ఆదుకుంటాం

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆపదలో ఉన్న కార్మికులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పాదురి శశిధర్ రెడ్డి, ఆయూబ్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బీఎం.నాయుడు కోరారు. మండలంలోని అవంతిపురం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి యాదగిరి అనారోగ్యంగా ఉండడంతో ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండి సంఘాన్ని బలోపేతం చేయాలన్నారు. సంఘంలో సభ్యులుగా ఉంటే ఆపదలో ఉన్న సమయంలో సంఘం ఆదుకుంటుందన్నారు. కార్మికులు తప్పనిసరిగా సంక్షేమ బోర్డ్ ద్వారా సభ్యత్వం పొందాలని, సంఘం బలోపేతానికి కృషి చేయాలని కోరారు. మే డే సందర్భంగా కార్మికులు పెద్ద ఎత్తున మేడే ఉత్సవాలు జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మంద రాజు, ప్రధాన కార్యదర్శి ఎస్పీ సైదులు నాయక్, కోశాధికారి పాశం గోవర్ధన్ రెడ్డి, సహాయ కోశాధికారి విజ్ఞు బాబు, ఉపాధ్యక్షులు సురేందర్, ప్రచార కార్యదర్శి కురుమేడి సోములు, రాంబాబు, పేలపొగు బాబు, చారి తదితరులు పాల్గొన్నారు.

28న ఫూలే, అంబేద్కర్ జాతర

- జాతర కరపత్రం విడుదల
- జయప్రదానికై పిలుపునిచ్చిన కేవీపీఎస్, ప్రజా సంఘలు

నవతెలంగాణ-నల్లగొండరూరల్



ఏప్రిల్ మాసంలో భారతదేశ సామాజిక విప్లవకారులైన పూలే, అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సమాజంలో సామాజిక చైతన్యాన్ని పెంపొందించే దిశగా ఈనెల 28న నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎస్‌బీఆర్ గార్డెన్‌లో పూలే, అంబేద్కర్ జాతరను నిర్వహించడం జరుగుతుందని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు. గురువారం నల్లగొండ పట్టణంలోని స్థానిక గడియారం సెంటర్‌లో గల పూలే విగ్రహం దగ్గర పూలే అంబేద్కర్ జాతరకు సంబంధించిన కరపత్రాన్ని కేవీపీఎస్, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున, మాజీ ఐఎఎస్ చొల్లేటి ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ భారత రాజ్యాంగాన్ని అంచలంచెలుగా విధ్వంసం చేస్తుందని, పూలే, అంబేద్కర్ ఆలోచనలకు తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. పాలకులు ప్రజాస్వామ్యం పేరుతో అంతర్గతమైన నియంతృత్వ విధానాలను అమలు చేస్తున్నారని, ప్రశ్నిస్తున్న గొంతుకులను భౌతికంగా నిర్మూలిస్తున్నారని చెప్పారు. శాస్త్రీయమైన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రభుత్వ విద్యా వ్యాప్తికై కుల వివక్షతలు లేని వర్గ వివక్షతలు లేని సమసమాజ స్థాపనకై పూలే, అంబేద్కర్, నారాయణ, గురు, పెరియర్ రామస్వామి నాయకర్ లాంటి ఆలోచనలను ముందుకు తీసుకుపోవడానికి ఈనెల 28న నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సామాజిక దళిత బహుజన కళారూపాలతో నిర్వహించే పూలే అంబేద్కర్ జాతరకు మేధావులు, కవులు, కళాకారులు, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు బుద్ధి జీవులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న, రజక సంఘం జిల్లా కార్యదర్శి చెరుకు పెద్దులు, మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మోహన్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బకరం శ్రీనివాస్, మాల మహానాడు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోలి సైదులు, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు, దళిత బహుజన కూలి రైతు సంఘం బాధ్యులు కే.పర్వతాలు, పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందూరి సాగర్, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి బిక్షమయ్య, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్, మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు అద్దంకి రవీందర్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్దన్ గౌడ్, చుక్కా సైదులు,మాల మహానాడు నాయకులు రేఖల సైదులు, కత్తుల జగన్ కత్తుల షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే చిరుమర్తి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నకిరేకల్ పట్టణంలో స్థానిక మెయిన్ సెంటర్లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 93 మంది రక్తదానం చేశారు. ఎమ్మెల్యే చిరుమర్తిని విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, జిల్లా



పరిషత్ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ పల్ రెడ్డి మహేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గొర్ల సరిత వీరయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ నడికుడి ఉమారాణి, వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మెయిన్ సెంటర్‌లో కేక్ కటింగ్, అన్నదానం

నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో చిరుమర్తి జన్మదినోత్సవాన్ని



పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సుమారు 3000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తితో పాటు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పండుగలా ఎమ్మెల్యే చిరుమర్తి జన్మదిన వేడుకలు

- భారీగా వెలిసిన ఫ్లెక్సీలు.. ● బీఆర్‌ఎస్ కార్యకర్తల రక్తదానం.. ● పట్టణంలో ద్వి చక్రవాహన ర్యాలీ.. ● భారీ కేక్ కటింగ్.. అన్నదాన శిబిరం ● వేడుకల్లో మంత్రి జగదీశ్‌రెడ్డి, జెడ్పీ చైర్మెన్ బండ ● అభివృద్ధికి పెద్ద పీట..



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలు అట్టహాసంగా బీఆర్ఎస్ కార్యకర్తల నడుమ పండుగ వాతావరణంలో మండల కేంద్రంలో గురువారం జరిగాయి. జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మండల పరిధిలోని చెరువుగట్టులోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భారీగా వెలిసిన ఫ్లెక్సీలు

నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగ లింగయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో అమ్మనుబోలు చౌరస్తా నుంచి మొదలుకొని మునుగోడు చౌరస్తా వరకు బీఆర్ఎస్ కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు మునుపెన్నడు లేనివిధంగా భారీగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తల రక్తదానం..

నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య జన్మదిన దినాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో నార్కట్ పల్లి, చిట్యాల, రామన్నపేట మండలాల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నార్కట్ పల్లిలో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని జడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, నార్కెట్‌పల్లి ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ సుంకరి మల్లేష్‌గౌడ్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



పట్టణంలో ద్వి చక్రవాహన ర్యాలీ..

ఎమ్మెల్యే చిరుమర్తి పుట్టినరోజు పురస్కరించుకుని మండల కేంద్రంలో వివిధ మండలాల నుంచి గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు భారీగా బానసంచా కాలుస్తూ డిజె సౌండ్‌లతో ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. యువత కేరింతలు కొడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

భారీ కేక్ కటింగ్.. అన్నదాన శిబిరం

ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక



శబరి గార్డెన్స్‌లో భారీ కేకును ఏర్పాటు చేశారు విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్, జిల్లా పరిషత్ చైర్మెన్ బండా నరేందర్ రెడ్డి, గోట్ అండ్ షిప్స్ సహకార సంస్థ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజు, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి సమక్షంలో గజమాలతో సత్కరించి భారీ కేకును కట్ చేశారు. అనంతరం అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి వివిధ మండలాల జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అభివృద్ధికి పెద్దపీట..

విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి

గ్రామాలను పట్టణాలుగా గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలుగా రూపాంతరం చెందే విధంగా కేసీఆర్ ప్రభుత్వం నిధులు కేటాయించి అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం 16 కోట్ల రూపాయలతో పాత నేషనల్ హైవే 9 విస్తరణ సెంట్రల్ లైటింగ్, డివైడర్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం శబరి గార్డెన్స్ ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నార్కట్‌పల్లి పట్టణ ప్రజల కోరిక నెరవేర్చేందుకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మంత్రి కేటీఆర్‌కు ఒప్పించి నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగు లింగ యాదవ్, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జెడ్పీ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, గోట్స్, షీప్స్ డెవలప్మెంట్ చైర్మన్



దూదిమెట్ల బాలరాజు యాదవ్, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, ఆర్ అండ్ బీ ఇంజనీరింగ్ ఇంజనీరింగ్ అధికారులు నరేందర్‌రెడ్డి, నరసింహ బషీర్ బేగ్, స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి ఎంపిటిసిలు ముత్తయ్య, దుబ్బాక పావని శ్రీధర్, మేకల రాజిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు యానాల అశోక్‌రెడ్డి, బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, వివిధ మండలాల జడ్పిటిసిలు, ఎంపీపీలు, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నాయకురాలు గునిగంటి జయమ్మ మృతి



నూతనకల్: మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) నాయకురాలు గునగంటి జయమ్మ అనారోగ్యంతో బుధవారం సాయంత్రం మృతి చెందింది. గురువారం ఆ పార్టీ మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి , సీఐటీయూ మండల కన్వీనర్ బొజ్జ శ్రీను జయమ్మ భౌతికకాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో రైతు సంఘం మండల నాయకులు కందాల కృష్ణారెడ్డి , నాయకులు తొట్ల లింగయ్య సామ సురేందర్ రెడ్డి, గజ్జల సాయి రెడ్డి, బాలగాని సోమయ్య, పోలే పాకనగేష్, బాణాల వెంక రెడ్డి ,యల్లావుల నరేష్ తదితరులు ఉన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

శుక్రవారం 21 ఏప్రిల్ 2023

కొన్ని కార్యక్రమాలు చేయాలంటే గొప్ప హృదయం ఉండాలి



కోదాడరూరల్:కొన్ని కార్యక్రమాలు చేయాలంటే గొప్ప హృదయం ఉండాలని ఓజో ఫౌండేషన్ చైర్మెన్ పిల్లుట్ల రఘు అన్నారు. గురువారం పట్టణంలోని గ్రంథాలయంలో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లుట్ల శ్రీనివాస్ నిరుద్యోగ యువతీ, యువకులకు భోజన వసతి కార్యక్రమాన్ని ఓజో ఫౌండేషన్ చైర్మెన్ పిల్లుట్ల రఘు ప్రారంభించి మాట్లాడారు. పిల్లుట్ల శ్రీనివాస్ నిర్వహిస్తున్న కార్యక్రమం డబ్బులతో చేయగలిగేది కాదు గొప్ప హృదయం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నెమ్మాది సురేష్, నడిగూడెం మండల మహిళా కన్వీనర్ మంజుల, షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



- సీపీఐ(ఎఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ -సూర్యాపేట రూరల్

ఐకెపి కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని సీపీఐ(ం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సూర్యాపేట మండల పరిధిలోని కుప్పిరెడ్డిగూడెం గ్రామంలోని ఐకేపీ కేంద్రాన్ని ఆయన సందర్శించి ధాన్యం కొనుగోలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు నతనడకగా కొనసాగుతున్నాయన్నారు. వెంటనే వేగవంతం చేయాలన్నారు. ఇంకా ప్రారంభం కాని చోట ఐకేపీ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అకాల వర్షాలు వచ్చి ధాన్యం తడిచి రైతులకు నష్టం జరిగే అవకాశమున్నందున, త్వరితగతిన కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతాంగానికి అకౌంట్లో డబ్బులు జమ చేయాలన్నారు. గత సీజన్లో ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు విషయంలో అవకతవకలు జరిగినట్టుగా తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎలాంటి అక్రమాలు, అవినీతి జరగకుండా కొనుగోళ్ల ప్రక్రియ పారదర్శకంగా జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, నాయకులు చిట్లింకి యాదగిరి, బోళ్ల నాగేందర్ రెడ్డి ,వందిరి సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గుంటుపల్లి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా చూడాలి



- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాదరూరల్

వేసవికాలంలో నీటి ఎద్దడి సమస్యలు కొలెత్తకుండా చూడాలని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం మండలం సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భగీరథ ద్వార గ్రామాల్లో సురక్షిత త్రాగునీటి అందించడం జరుగుతుందని ఆయన గుర్తు చేశారు. వేసవికాలంలో ప్రతి గ్రామానికి మిషన్ భగీరథ నీరు అందేలా చూడాలని సూచించారు. యాసంగి ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఇంకా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయని చోట త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పని చేయాలి ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, వైస్ ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, ఎంపీడీవో విజయ శ్రీ, ఆయా గ్రామాల సర్పంచులు, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, ఆయా శాఖల మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ తోఫాలు పంపిణీ

రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు తోఫాలు పంపిణీ చేస్తుందని బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఏఆర్ఏఆర్ ఫంక్షన్ హాల్ లో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకుడు గఫూర్ ఖాన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదర,సోదరీమణులకు రంజాన్ తోఫాలను (కిట్ ను) ఎమ్మెల్యే పంపిణీ చేసి మాట్లాడారు. నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పైడిమర్రి



సత్యబాబు, బీఆర్ఎస్ నాయకులు వెంపటి మధుసూదన్, గంట సత్యనారాయణ, కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నయీమ్, కో-ఆప్షన్ సభ్యులు డాక్టర్ బ్రహ్మం, సాదిక్ ఖాన్, అఫ్జల్, మజార్, ముస్లిం మత పెద్దలు మౌలానా, యూసుఫ్ ,బిఆర్ఎస్ నాయకులు, పట్టణ పుర ప్రముఖులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు మనబడి పనులు వేగవంతంగా చేయాలి



- పనులలో జాప్యం చూపితే చర్యలు తప్పవు
- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ -సూర్యాపేటకలెక్టరేట్

మన ఊరు మనబడి పనులు వెగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట లోని సమావేశ మందిరంలో మన ఊరు మనబడి పనుల ప్రగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్, అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా మొదటి ఫేసులో గుర్తించబడిన 329 పాఠశాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు, టాయిలెట్లు, ప్రహరీ గోడ, కిచెన్ షేడ్ నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని వారు తెలిపారు. జిల్లాలో చింతలపాలెం, గరిడేపల్లి, హుజూర్‌నగర్ ,మేళ్లచెరువు, చిలుకూరు, తిరుమలగిరి మండలాలలో మన ఊరు మనబడి కార్యక్రమం పనులు మందకొడిగా జరుగుతున్నాయని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఎంఈఓ లను కారణాలను అడిగి తెలుసుకున్నారు. మే 20వ తేదీ కల్లా అన్ని పనులు పూర్తిచేసి ప్రారంభాత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు. మన ఊరు మనబడి పనులపై పాఠశాలల వారీగా సమీక్షించారు. పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి టి శ్రీనివాస్ రెడ్డి ,టిఎస్ ఈ డబ్ల్యూ ఐ డి సి ఇంజనీరింగ్ రాంచందర్ ,డి ఈ రమేష్ కూమార్, మండల ఎంఇఓలు, ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



నర్సరిని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామంలో నిర్వహిస్తున్న నర్సరిని జిల్లా అడిషనల్ కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన నర్సరీ బెడ్లల్లో వేసిన గింజలు మొలకెత్తక పోవడంతో సంబంధించిన నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చనిపోయిన మొక్కలు స్థానంలో కొత్తగా విత్తనాలు పెట్టి మొక్కలు పెంచేటట్టు చూడాలని హరితహారం లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, ఎంపీఓ నరేష్, ఏపీవో రవి, బండి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి రైస్ మిల్లు గుమస్తా మృతి

నవ తెలంగాణ -నేరేడుచర్ల

బైక్ అదుపు తప్పి రైస్ మిల్లు డ్రైవర్ మృతి చెందిన సంఘటన నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి దగ్గర గురువారం జరిగింది. స్థానిక ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... మిర్యాలగూడ మండలం ఈదుల లగూడ కు చెందిన మచ్చ రాము హుజూర్‌నగర్ పట్టణంలో గల సాయిరాం రైస్ మిల్లు లో గుమస్తాగా పని చేస్తున్నారు.తన పనులు ముగించుకొని బిర్యానీ పార్సిల్ తీసుకొని బైక్ ముందు కవర్లో పెట్టుకొని మిర్యాలగూడ కు వెళ్తున్నాడు. నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి మూసీ నది బ్రిడ్జి పై బైకు అదుపుతప్పి కింద పడ్డారు. తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య భవాని ఎనిమిదేండ్ల కూతురు, ఐదేండ్ల బాబు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



ఉపాధ్యాయులకు రంజాన్ తోఫా

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని గ్రీన్ వుడ్ కృష్ణవేణి పాఠశాలలో పనిచేస్తున్న ముస్లిం ఉపాధ్యాయులకు పాఠశాల చైర్మన్ తుమ్మ సరిత మారెడ్డి గురువారం రంజాన్ తోఫాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముస్లిం సోదరి సోదరీమణులు రంజాన్ ఉపవాస దీక్షలను భక్తిశ్రద్ధలతో క్రమశిక్షణతో నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఏవి కృష్ణారావు, ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి, ఉపాధ్యాయులు దిల్షాద్ నజీమా, రెహమత్, అమీనా, సన, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

23న గురుకుల ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ -తుంగతుర్తి

తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో ఐదవ తరగతి ప్రవేశం కోసం ఈ నెల 23న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు వీటీజీసీఈటీ జరుగుతుందని, విద్యార్థులు హాల్ టికెట్ పెన్ను వాటర్ బాటిల్ తీసుకొని పరీక్ష కేంద్రానికి ఉదయం 10 గంటలకు చేరుకోవాలని ప్రిన్సిపాల్ వైబి శ్యామలత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాల అడ్రస్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాల తుంగతుర్తి బండ రామారం రోడ్డు తుంగతుర్తి. తుంగతుర్తి అంబేద్కర్ విగ్రహంసెంటర్ నుండి రెండు కిలోమీటర్లు ఉంటుంది. ఎండలు తీవ్రంగా ఉన్నందున విద్యార్థులకు తమ తల్లిదండ్రులు తోడుగా వచ్చి, పరీక్షను విజయవంతం చేయాలని కోరారు.



పోషక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్ :,అంగన్వాడీ కేంద్రాలలో బాలింతలకు, చిన్నారులకు ప్రభుత్వం ఐసీడీఎస్ ద్వారా అందించే పోషకాహా రాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి సూచించారు. గురువారం మండల కేంద్రంలోనీ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన అన్న ప్రసన్న కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పోషక విలువలు ఉన్న పదార్థాలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని అట్టి పదార్థాలైన పాలు, గుడ్లు, బాలామృతం, మురుకులు వంటివి వినియోగించుకొని శారీరక ఆరోగ్యాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ,ఆయాలు,బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు .

సూర్యాపేట ఆర్టీసీలో అధికారిణి జులూం?..

- అనుభవం లేకున్నా డ్రైవర్లను టీం డ్యూటీ చేయాలంటున్న వైనం
- బస్సు రన్నింగ్ సమస్యలతో భయపడుతున్న అనుభవం లేని డ్రైవర్లు
- ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?
- సమస్యపై మంత్రిని కలిసిన ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు

నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట ఆర్టీసీ డిపోలో అధికారిని అజమాయిషి డ్రైవర్ల పాలిట శాపంగా మారింది వివరాల్లోకెళ్తే సూర్యాపేట ఆర్టీసీ డిపోలో అసిస్టెంట్ మేనేజర్ గా పనిచేస్తున్న నాగశ్రీ తాను చెప్పిందే విధంగా నడుచుకోవాలంటూ ఆర్టీసీ డ్రైవర్ల పై ఒత్తిడి తీసుకువస్తుందని పలువురు డ్రైవర్లు ఆరోపిస్తున్నారు. ఆర్టీసీ డిపోలో సూర్యాపేట నుండి హైదరాబాద్ వెళ్లే బస్సులకు కండక్టర్ డ్రైవరు ను ఇదివరకు కేటాయించేది అయితే పొదుపులో భాగంగా ప్రస్తుతం టికెట్లు చేతి నుండి కాకుండా టీం మిషన్ ద్వారా ప్రయాణికులకు అందిస్తున్న సంగతి తెలిసింది. దాంట్లో భాగంగా హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లే బస్సులకు కేవలం డ్రైవర్ మాత్రమే పంపి టీం మిషన్ ద్వారా టికెట్లను కూడా ఆర్టీసీ డ్రైవర్ పంపిణీ చేస్తున్నారు. అనుభవం ఉన్న డ్రైవర్లు బస్సును డ్రైవింగ్ చేసుకుంటూ టీం మిషన్ ద్వారా ప్రయాణికులకు టికెట్లు అందించగలుగుతారు అయితే డ్రైవర్లుగా ఉన్న కొంత మంది తక్కువ చదువుకోవడం వల్ల టిమిషను ఆపరేట్ చేయలేక సతమతమవుతూ టికెట్ల పంపిణీ సరిగా చేయలేకపోతున్నారు .దీనివల్ల కొందరు ప్రయాణికులు ఇదే అదనుగా టికెట్ పైసలు మిగిలిందనుకొని గుంబనంగా కూర్చుని ఉంటారు ప్రయాణ మధ్యలో ఆర్టీసీ అధికారులు చెకింగ్ వస్తే ఆ తప్పిదం డ్రైవర్ సీట్ లో ఉన్న డ్రైవర్ పై పడక తప్పదు. దీనివల్ల సదరు డ్రైవరు ఉద్యోగం పోవాల్సి వస్తుంది. అతని కుటుంబం వీధిన పడక తప్పదు అనుభవం ఉన్న డ్రైవర్ల కైతే ఏ సమస్య ఉత్పన్నం కాదు కానీ అనుభవం లేని డ్రైవర్ల కు ఈ సమస్య పెద్ద సవాల్‌గా మారింది .అయితే కొందరు డ్రైవర్లు డిపో అసిస్టెంట్ మేనేజర్ కు తమ బాధను చెప్పుకుంటూ తమకు టిమ్ మిషన్ సరిగా ఆపరేట్ చేయరాదని తమకు డ్రైవరు టింమిషన్ డ్యూటీ వేయకూడదని ఎంతగా ప్రాధేయపడిన ఇవేమీ లెక్క చేయకుండా అలాగే డ్యూటీలు వేస్తూ వస్తున్నారు .అయితే కొంతమంది కార్మికులు మానసికంగా బాధ పడుతూ తాము ఈ డ్యూటీ చేయలేమంటూ సెలవులు పెట్టుకుంటున్నారు.

ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది..

సరిగ్గా 8 సంవత్సరాల క్రితం సూర్యాపేట ఆర్టీసీ డిపోలో సిఐ గా పని చేసిన ఒక అధికారి తీరు వల్ల డ్రైవర్ ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది. వరుసగా డ్యూటీలు చేసి అలసిపోయిన ఆ కార్మికుడు డిపోలో విశ్రాంతి తీసుకుని



ఉండగా సదరు సీఐ మరోసారి మిర్యాలగూడ రూట్లో డ్యూటీ వేశారు. తాను ఇప్పటికే డబల్ డ్యూటీ చేసి అలసిపోయారని మరో మారు డ్యూటీ కి వెళ్లలేని పరిస్థితి ఉందని చెప్పగా ఇదేమి పట్టని అధికారి డ్యూటీకి వెళ్లాల్సిందని హుకుం జారీ చేశారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో అ కార్మికుడు భీమారం మిర్యాలగూడ రూట్లో బస్సును నడుపుతుండగా సరిగ్గా భీమారం వంతెన వచ్చేసరికి ఛాతిలో నలతగా ఉండి బస్సును ఒక పక్కకు ఆపి స్టీరింగ్ మీద వాలిపోయాడు. బస్సులోని ప్రయాణికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆ డ్రైవర్ గుండె పోటుతో చనిపోయాడని నిర్ధారించారు .అప్పట్లో ఆ అధికారి నిర్ణయం వివాదాస్పదంగా మారి డ్రైవర్ కుటుంబం వీధిన పడింది. ప్రస్తుతం అసిస్టెంట్ మేనేజర్ గా పనిచేస్తున్న నాగశ్రీ వ్యవహార శైలి కూడా ఇంచుమించు అలాగే ఉంది. టిం మిషన్ ఆపరేటర్ చేయరాని కార్మికులు డ్రైవింగ్ చేస్తూ ప్రయాణికులు టికెట్లు ఇచ్చే క్రమంలో ఎదురుగా వచ్చే ఏ వాహనైనా ఢీకొడితే దాన్ని బాధ్యత ఎవరిదని కార్మిక సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు.

సెలవు పెడితే సాక్ష్యం కావాల్సిందే..

అయితే ఆ అధికారినిలో మరో కోణం కూడా దాగి ఉంది కార్మికులు ఎవరైనా అనారోగ్య కారణాలతో కానీ సమీప బంధువులు కానీ చనిపోతే ఆమెకు సాక్షాదారులతో సహా చూపించాలి. ఉదాహరణకు కార్మికుడు జ్వరం వచ్చి రాలేని పరిస్థితిలో సెలవు పెడితే డాక్టర్ దగ్గరకు వెళ్లిన ప్రిస్క్రిప్షన్ ఆమెకు సమర్పించాలి. ఒకవేళ కార్మికుడి సమీప బంధువు చనిపోతే చనిపోయిన వారి ఫోటోని అక్కడ నుండే వాట్సాప్ కు పంపాలి. కార్మికులు సెలవు పెట్టుకునే స్వేచ్ఛ లేకుండా ఆ అధికారిని వ్యవహరిస్తుందని కార్మికులు వాపోతున్నారు.మంత్రిని కలిసిన ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు.ఈ సమస్య గురించి తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి ని ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు బుధవారం రాత్రి ఆయనను కలిశారు. ఆర్టీసీలో కార్మికుల పై అధికారులు ఒత్తిడి తీసుకొస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు త్వరలో కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని కార్మిక నాయకులతో మంత్రి అన్నట్లు వారు తెలిపారు.

అనుభవం మెరకే రిక్రూట్మెంట్ చేశాం

ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ

జిల్లాలో కొంతమంది డ్రైవర్లు రిటైర్మెంట్ కావడంతో స్టీమ్ డ్రైవర్ల కొరత ఏర్పడింది. అందులో భాగంగానే స్టీమ్ డ్రైవర్లను విధుల్లోకి తీసుకున్నాము. వారిలో కూడా అనుభవం ఉండి,చదువుకున్న వాళ్లకే ట్రైనింగ్ ఇచ్చి విధుల్లోకి తీసుకున్నాం.

రాజ్యాంగ రక్షణ యాత్రను జయప్రదం చేసినందుకు ధన్యవాదాలు



- జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి

నవతెలంగాణ-సూర్యాపేట

దేశంలో అధికారంలో ఉన్న మనువాద పాలకుల నుండి రాజ్యాంగం, రిజర్వేశన్లు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 16 నుండి 19 వరకు జిల్లా వ్యాప్తంగా జరిగిన రాజ్యాంగ రక్షణ యాత్రను జయప్రదం చేసిన వారందరికీ ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి ధన్యవాదాలు తెలిపారు. గురువారం స్థానిక ఎం వి ఎన్ భవన్ లో జరిగిన విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడారు. దేశంలో అధికారంలో ఉన్న మనువాద పాలకుల నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించడం కోసం ప్రజలను చైతన్యం చేయడం కోసం జిల్లా వ్యాప్తంగా నాలుగు రోజులపాటు చేపట్టిన రాజ్యాంగ రక్షణ యాత్ర జయప్రదంగా నిర్వహించినట్టు తెలిపారు. రాజ్యాంగ రక్షణ యాత్ర 23 మండలాలు తిరిగి 32 సభలు నిర్వహించినట్టు పేర్కొన్నారు. ప్రతి మండల కేంద్రం నుండి గ్రామాల్లోకి యాత్ర వెళ్లడంతో అన్ని దళిత, సామాజిక సంఘాలు, రాజకీయ పార్టీలు ప్రజాప్రతినిధులు మేధావులు స్వాగతం పలికి మద్దతు తెలిపారన్నారు. అన్ని పక్షాల మద్దతుతో రాబోయే కాలంలో రాజ్యాంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడం కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు బచ్చలికూరి రాంబాబు, దున్న అభి, పిండిగ గోపి, ఉప్పల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలను గురువారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు శెట్టిపల్లి సైదులు, ప్రధాన కార్యదర్శి రాయిరాల వంశీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆ పార్టీ శ్రేణులంతా ఉత్సాహంగా మండల కేంద్రానికి చేరుకొని కేక్ కట్ చేశారు. అనంతరం పార్టీ మండల ఉపాధ్యక్షులు ఆలీసాబ్ ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా ఉపవాసం ఉంటున్న ముస్లింలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల తెలుగు యువత అధ్యక్షులు ఇంజమూరి శ్రీను, నాయకులు మల్లయ్య, కనకయ్య, సోమయ్య, సైదులు, గోపయ్య, మామిడి రాఘవయ్య, మెడి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కోదాదరూరల్ : పట్టణ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోనే ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్తినేని సైదేశ్వరావు బాలింతలకు పండ్లు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పిడతలశ్రీనివాసరావు, మండల కన్వినర్ పిట్టల శోభన్ బాబు, అనంతగిరి మండల కన్వినర్ చాపల శ్రీను, 3వ వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్, రైతుసంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఉన్నంహన్మంతరావు తధితరులు పాల్గొన్నారు.

కుక్కడపు రామ్మోహన్‌రావుకు భార్యవియోగం

- ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్ నగర్ పట్టణ మాజీ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కుక్క డపు రామ్మోహన్ రావు భార్య, అనిల్ కుమార్ తల్లి అయినా లలితమ్మ అనారోగ్యంతో మరణించారు. గురువారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిమాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి నరసింహారావు, పట్టణంలోని పలువురు ప్రముఖులు సందర్శించి మృతదేహానికి పూలమాలు వేసిన నివాళులు అర్పించారు. అదేవిధంగా హుజూర్‌నగర్ పట్టణ కేంద్రంలో ఉంటూ మేళ్లచెరువులో మెడికల్ ఆఫీసర్ పనిచేస్తున్న డాక్టర్ ప్రేమ్



సింగ్ అనారోగ్యంతో చనిపోవడంతో స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఉత్తంకుమార్‌రెడ్డి పరామర్శించి సంతాపం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇందిరాల రామకృష్ణ పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
శుక్రవారం 21 ఏప్రిల్ 2023



అంగన్వాడీలో ఘనంగా వార్షికోత్సవాలు



నవతెలంగాణ- ఆలేరు రూరల్

మండలంలోని కొలనుపాక గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రీ స్కూల్ అన్యువల్ డే వేడుకలను సీడీపీఓ చంద్రకళ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ప్రీస్కూల్ మేళ నిర్వహించారు. అనంతరం చిన్నారులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఉమారాణి, ఏఎన్ఎం సునీత ,అంగన్వాడి టీచర్లు అరుణ, మనోరమ్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ -రాజాపేట

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష గురువారం నాటికి 254వ రోజుకు చేరింది. ఈదీక్షకి చల్లురిచిన్నపోచయ్య, బల్లనరహరి కటకంప్రశాంత్ బల్లమహేష్ జి.జయంత్ ,బండరీరాజు, కొన్నేమహేష్, కలకుంట్లకొమురయ్య, గోళికిరణ్, కటకంనగేష్, కటకంగణేష్ ,బల్లబలరాజు, మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడి పెళ్లి శ్రవణ్, ఎంపీటీసీ రేణుక పెంటయ్య గౌడ్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని దేశవ్యాప్తంగా ఓడించాలి



- బీజేపీ అన్ని రంగాల్లో విఫలం
- దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలన్నీ ఏకం కావాలి
- చౌటుప్పల్ నుండి చండూరు వరకు 300 కిలోమీటర్ల పాదయాత్ర
- సీపీఐ జాతీయ కమిటీ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

బీజేపీని దేశవ్యాప్తంగా ఓడించాలని సీపీఐ జాతీయ కమిటీ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా సమగ్రాభివృద్ధి కోసం కృష్ణా నదిపై చేపట్టిన ఎస్ఎల్‌బీసీ డిండి లిఫ్టులో భాగంగా చర్లగూడెం ప్రాజెక్టును పూర్తిచేసి మునుగోడు నియోజకవర్గానికి నీరు అందించాలని డిమాండ్‌చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రను గురువారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఆయన పాదయాత్ర బృందం సభ్యులకు పూలమాలలు వేసి, జెండా ఊపి ఆ పార్టీ జాతీయ సమితి సభ్యులు కె.శ్రీనివాస్‌రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములుతో కలిసి పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్ర పట్టణంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున నిర్వహించారు. చాకలి అయిలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ దగ్గర నిర్వహించిన సభలో వారు మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలకేంద్రం నుండి చండూరు వరకు 300 కిలోమీటర్లు పాదయాత్ర కొనసాగుతుందన్నారు. 15 రోజులపాటు కొనసాగిన పాదయాత్ర చండూరులో మే 5న ముగింపుసభ జరుగుతుందని తెలిపారు. బీజేపీ గవర్నర్లను అడ్డం పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తుందని విమర్శించారు. బీజేపీ అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీని ఓడించాలన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని బీజేపీ మార్చే విధంగా ప్రవర్తిస్తుందన్నారు. అన్ని పార్టీలు ఐక్యంగా ఉంటే ఈ దేశంలో బీజేపీని ఓడించడం ఎంతో సులభమన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో చైతన్యవంతులైన మునుగోడు ప్రజలు బీజేపీని ఓడించి, అడ్డుకట్ట వేశారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని అమలుచేయాలని డిమాండ్‌చేశారు.



సీపీఐ పాదయాత్రకు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు


సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రను గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్, ఆ పార్టీ నాయకులు బృందం సభ్యులకు పూలమాలలు వేసి మద్దతు తెలిపారు. అనంతరం నిర్వహించిన సభలో జహంగీర్ మాట్లాడారు. పేదలకు అండగా ఉండేది కమ్యూనిస్టులేనన్నారు. ప్రజలందరిపై పన్నులు వేసి కొందరు కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ ప్రజాధనాన్ని మోడి ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని విమర్శించారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు రాష్ట్రాల్లో మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. కమ్యూనిస్టులు ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉంటామన్నారు. పాదయాత్ర బృందానికి మద్దతు తెలిపిన సీపీఐ(ఎం) నాయకులు దోనూరి నర్సిరెడ్డి, ఎమ్‌డి.పాషా, దోడ యాదిరెడ్డి, బూర్గు కృష్ణారెడ్డి, బండారు నర్సింహా, ఉష్కాగుల రమేశ్, తడక మోహన్, ఆకుల ధర్మయ్య ఉన్నారు. పాదయాత్రకు చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు మద్దతు తెలిపి మాట్లాడారు. పాదయాత్ర బృందం సభ్యులు నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, ఆర్.అంజాచారి, కె.శ్రీనివాస్, బి.గాలయ్య, బి.నర్సింహా, జి.రామచంద్రం, కె.వెంకటేశ్వర్లు, నలపరాజు రామలింగం, గిరి రమ, బరిగెల వెంకటేశ్, బూడిద సురేశ్, జి.లాలు, ఎం.మురళి, కృష్ణ, బి.జగన్, చలం పాండురంగారావు, చిలివేరు అంజయ్య, కలకొండ సంజీవ ఉన్నారు. స్థానిక నాయకులు పల్లె శేఖర్‌రెడ్డి, ఉడుత రామలింగం, ఎస్ఎ.రహమాన్, టంగుటూరి రాములు, రొండి నర్సింహా ఉన్నారు.



వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రాల ద్వారా... రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

- జిల్లా ప్రధానన్యాయమూర్తి వి.బాల భాస్కరరావు



నవతెలంగాణ-భువనగిరి

రైతుకు వెన్నుదన్నుగా వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రాల ద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు వి.బాల భాస్కరరావు తెలిపారు. గురువారం పట్టణంలోని రైతు వేదికలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రం న్యాయ విజ్ఞాన సదస్సును జ్యోతిప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నం పెట్టే రైతు దేశానికి వెన్నెముక అని తెలిపారు. అలాంటి రైతు వ్యవసాయం, పశుపోషణలో ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహా రక మందులు, ఇన్సూరెన్స్ తదితర విషయాలలో నష్టపోకుండా అవగాహన కలిగించడం, రైతుకు వెన్నుదన్నుగా అండగా ఉండి అధికారులు, డీలర్లు మధ్య సమన్వయంతో రైతుకు లబ్ధి చేకూర్చడం, రైతుల సమస్యలు, అవసరాలను న్యాయపరంగా పరిష్కరించడం కోసం న్యాయ సహాయ కేంద్రాలు పనిచేస్తాయన్నారు. జిల్లాలో 92 రైతు వేదికలలో వారానికి రెండు సార్లు పారా లీగల్ వాలంటీర్లు, అధికారులతో కలిసి రైతులకు సహాయం, సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు .ధరణి, రైతుబంధు, రైతుబీమా తదితర రైతుకు ఉపయోగపడే ప్రభుత్వ పథకాలు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో రైతుకు సత్వరంగా అందేలా చూడడం, రైతుకు భరోసా కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి కె.మారుతీ దేవి మాట్లాడుతూరైతులకు కల్పించిన ప్రభుత్వ పథకాల అమలుకు వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రాలు పనిచేస్తాయన్నారు. జిల్లా ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ సెక్రెటరీ కె దశరథ రామయ్య జిల్లా ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రాలు ప్రారంభించామని, ఈ మధ్యనే జిల్లాలో నిబంధనలు పాటించని విత్తనాలు, ఎరువుల డీలర్లకు సంబంధించి 25 కేసులు నమోదు చేసినట్టు తెలెఇపారు. జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ మాట్లాడుతూ. రైతుకు భూతగాదాలే కాకుండా పంట, విత్తనాలు, ఎరువులు, డీలర్లు, తదితర సమస్యలకు ఈ వేదిక చక్కని పరిష్కారం చూపిస్తుందన్నారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ యాదాద్రి జిల్లా వ్యవసాయంతో పాటు పశు పోషణలో ముందుందని, పాల దిగుబడి అధికంగా ఉందని, ఇక్కడ సంకర జాతి పశువులు అధికంగా వున్నాయన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీలు వెంటనే క్లెయిమ్స్ చేసేలా చూడాలన్నారు. జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు నాగారపు అంజయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ సదుద్దేశాలను అధికారులు రైతుల వద్దకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి.శంకర్, న్యాయవాదుల సంఘం కార్యదర్శి సి.హెచ్. రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు దరఖాస్తుల ఆహ్వానం

- దరఖాస్తుకు 29 చివరి తేదీ
- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

జిల్లాలోని గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్స్ (రామంతపూర్ అండ్ బేగంపేట) లో 1వ తరగతి ఇంగ్లీష్ మీడియంలలో ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కలెక్టర్ పమేలా సత్పతి గురువారం ప్రకటనలో తెలిపారు. జనవరి 1 వ తేదీ 2017 నుండి డిసెంబర్ 31వ తేదీ 2017 సంవత్సరం లోపు జన్మించి ఉండాలని, మున్సిపల్ లేదా తశీల్దార్ ద్వారా ధ్రువీకరణ పత్రం జారీ చేయబడి ఉండాలని తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1,50,000, పట్టణ ప్రాంతాల వారికి రూ.2,00,000 మించరాదని, తహసీల్దార్ ద్వారా ఆదాయపు పన్ను ధ్రువీకరణ పత్రం జారీ చేయబడి ఉండాలనారు, కుల ధృవీకరణ పత్రము సంబంధిత తహసీల్దార్ ద్వారా జారీ చేయబడి ఉండాలని, ఆధార్, రేషన్ కార్డ్ లు జిరాక్స్ కాపీలు జతచేయాలని, ఈనెల 29 వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మే 3న కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ డ్రా తీయబడుతుందని తెలిపారు. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు ఫారములను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము, యదాద్రి భువనగిరి నుండి ఉచితముగా పొంది పూర్తి వివరములతో ఈనెల 29 తేదీన సాయంత్రం 5-00 గంటల లోపు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము, యదాద్రి భువనగిరిలో (2) పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో సమర్పించాలని, తదుపరి అందిన దరఖాస్తులు స్వీకరించనున్నట్టు తెలిపారు. పూర్తి వివరములకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయములో సంప్రదించాలని కోరారు.



గొర్రెల పంపిణీపై అవగహన

నవతెలంగాణ -భువనగిరిరూరల్

రెండవ విడుత గొర్రెల పంపిణీ పథకంపై లబ్దిదారులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని ముత్తిరెడ్డిగూడెం రైతువేదికలో పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరిగిన గొర్రెల పెంపకందారుల అభివృద్ధి పథకంపై లబ్దిదారులకు అవగాహనా సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. ముత్తిరెడ్డిగూడెం క్లస్టర్ రైతు వేదికలో వడాయిగూడెం, బస్వాపూర్, ముత్తిరెడ్డిగూడెం రాయగిరి, గంగసానిపల్లి గ్రామాలు, భువనగిరి మున్సిపాలిటీకి చెందిన 601 మంది లబ్దిదారులకు అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. డాక్యుమెంట్లు, వారి వాటా రూ 43,750 ఆన్ లైన్‌లో చెల్లించాల్సిన విధానం, గొర్రెల కొనుగోలు కోసం ఏ ప్రదేశాలకు వెళ్లాలి, సరైన గొర్రెల ఎంపిక, వాటి ఇన్సూరెన్స్, గొర్రెల షెడ్ల ఏర్పాటు తదితర అంశాలపై అవగాహన కలిగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒ, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ కృష్ణ, ఎంపీడీఓ నరేందర్ రెడ్డి, వెటర్నరీ సహాయ సంచాలకులు డాక్టర్ గోపిరెడ్డి, డాక్టర్ పండిత్ రెడ్డి, ఎంపీటీసీ కృష్ణ, అధికారులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే చిరుమర్తి పుట్టినరోజు వేడుకలు

- సుభాష్ సెంటర్ లో కేక్ కట్ చేసినబీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ- రామన్నపేట

స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదినం పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు పున్న జగన్మోహన్, పార్టీ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, వివిధ గ్రామాల సర్పంచులు ఎడ్ల మహేందర్ రెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, గుత్తా నరసింహారెడ్డి, కడమంచి సంధ్య స్వామి, ఉప్పు ప్రకాష్, కోళ్ల స్వామి, మెట్టు మహేందర్ రెడ్డి, ముత్యాల సుజాత, ఎంపీటీసీలు గాదె పారిజాత, గోరిగే నరసింహ, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, నాయకులు నంద్యాల బిక్షం రెడ్డి, కంభంపాటి శ్రీనివాస్, కూనూరు ముత్తయ్య, ముక్కాముల సత్తయ్య, బద్దుల రమేష్, బొక్క పురుషోత్తం రెడ్డి, కన్నెబోయిన ఐలయ్య, ఎడ్ల సురేందర్ రెడ్డి, మామిళ్ల అశోక్, జాడ సంతోష్, బండ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలస కార్మికులను చితకబాదిన ఇటుక బట్టీల యజమాని



- డీఎస్పీ విచారణ, యజమానిపై కేసు నమోదు

నవతెలంగాణ- భూదాన్ పోచంపల్లి

ఇటుక బట్టీల కార్మికులను మహిళలని చూడకుండా యజమాని విపరీతంగా కొట్టడంతో వారు వీడియోలు తీసి ఒరిస్సా రాష్ట్రంలో లేబర్ ఆఫీస్ పంపియడంతో అక్కడి అధికారులు రాష్ట్ర అధికారులకు సమాచారం ఇవ్వడంతో లేబర్‌ఆఫీస్ అధికారులు, నల్గొండ డీస్పీ వెర్నా ,భూదాన్ పోచంపల్లి పోలీసులు గురువారం పురపాలక కేంద్రం నారాయణగిరి పివీఎస్ ఇటుకల బట్టీల చేస్తున్న కార్మికులను అడిగి తెలుసుకున్నారు. గత నాలుగు నెలల క్రితం ఒరిస్సా రాష్ట్రం కనిగిరి జిల్లా నుండి వలస కార్మికులను పనిలో కుదిరించుకున్నారు.ఇటుక బట్టీలలో పనిచేస్తున్న వలస కార్మికుల పని భారం ఎక్కువ కావడంతో కార్మికులు వెళ్లిపోవడానికి ప్రయత్నించగా విషయాన్ని గమనించిన బట్టీల యజమాని గమనించి మంగళవారం ఆరుగురిని పురుషులు, మహిళలని చూడకుండా ఇష్టమొచ్చినట్టు విపరీతంగా కొట్టడంతో తీవ్ర అస్తవ్యవస్థకు గుయ్యారు. ఈ ఘటనకు సబంధించిన కార్మికులు వీడియోలు తీసి తమ రాష్ట్రానికి లేబర్ ఆఫీస్ పంపియడంతో అక్కడ అధికారులు అప్రమత్తమై రాష్ట్ర అధికారులకు సమాచారం ఇచ్చారు. నల్గొండ డీఎస్పీ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేశారు. వలస కార్మికులకు కనీస వసతులు కల్పించి వారితోనే పని చేయించుకోవాల్సింది పోయి డబ్బులు ఇవ్వకుండా వారిని పనిభారం ఎక్కువ చేసే వారి మీద దౌర్జన్యంగా కొట్టడం మహిళా గర్భవతిని చూడకుండా కొట్టడంతో ఆరుగురి దెబ్బలను పరిశీలించారు. మెరుగైన వైద్యం కోసం వారిని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇటుక బట్టి యజమానిపై నమోదు చేసి అరెస్టు చేశారు. కార్యక్రమంలో మోహినిద్దీన్ స్థానిక ఎస్సై సైదిరెడ్డి, ఆర్ఐ వెంకట్ రెడ్డి ,మమత ,అధికారులు పాల్గొన్నారు .



చైర్మెన్ గెల్లు శ్రీనివాస్‌కు సన్మానం

నవ తెలంగాణ- ఆలేరురూరల్

తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ ను గురువారంఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన మండల వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ ఆధ్వర్యంలో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, యువజన విభాగం నియోజకవర్గం కన్వీనర్ చీర బోయిన వెంకటేశం ,మండల ప్రధాన కార్యదర్శి గాజుల చంద్రయ్య ,యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు బాబా దర్గా ఉరుసు

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని శర్బనాపురం గ్రామంలో జిందేశా మదర్ బాబా దర్గా ఉర్సు ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు .ఈ ఉత్సవాలకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య హాజరవుతున్నారని పేర్కొన్నారు.

బీజేపీలో కలువని కొత్త, పాత క్యాడర్

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి,ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బీజేపిలో చేరడంతో మునుగోడు నియోజకవర్గంలో బీజేపీ జోష్ పెరిగింది. కానీ పాత కొత్త కార్యకర్తలను, నాయకులను కలుపుకొని ముందుకు పోవడములో రాజగోపాల్ రెడ్డి పూర్తిగా విఫలం చెందినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. మునుగోడులో జరిగిన ప్రతి ఎన్నికల్లో మూడో స్థానంలో ఉండే బీజెపీ ఓటు బ్యాంకును ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో రెండో స్థానంలోకి తీసుకు వచ్చి తన చరిష్మా చాటుకున్నారు. రాజగోపాల్ రెడ్డి పార్టీ మారే వ్యవహారం నుండి మొదలుకుని కాంట్రాక్టులు దక్కించుకునే వరకు బిజెపి జాతీయ నాయకులతో లాబియింగ్ నడపడం వల్ల రాష్ట్ర నాయకత్వముతో తత్ సంబంధాలు కొనసాగించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అప్పటి వరకు మునుగోడు ఇంచార్జి గా ఉన్న గంగిడి మనోహర్ రెడ్డి సైతం ఉప ఎన్నికల్లో రాజగోపాల్ రెడ్డి కి ప్రచారం చేయకపోవడం ఇదో కారణమని చర్చించుకుంటున్నారు.ఉప ఎన్నికల్లో తనతోపాటు పార్టీ మారి వచ్చిన వారికి మాత్రమే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పాత బీజేపీ నాయకులు కార్యకర్తలు అప్పట్లోనే అధిష్టానానికి మొర పెట్టుకున్నట్టు ప్రచారం జరిగింది.కలుపుకు పోయినా పొకపోయినా పార్టీ కోసం పని చేయాలని చెప్పడంతో సర్దుకపోయింట్టు తెలిసింది.ఎన్నికల అనంతరం సైతం ఆయనలో మారుపు రాలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉప ఎన్నికల తరువాత ఎక్కడైనా సమావేశం నిర్వహించి అందరు కలిసి పని చేయాలని చెప్పిన దాఖలాలు లేవని సొంత పార్టీ కార్యకర్తలే విమర్శిస్తున్నారు.

.సాధారణ ఎన్నికల్లో పోటీ చేసేనా!

వచ్చే సాధారణ ఎన్నికల్లో తిరిగి ఎమ్మెల్యే గా పోటీ చేస్తారా!లేదా అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని,మరోసారి పోటీ చేయనని ఉప ఎన్నికల ప్రచారం సందర్భంగా ఆయన మాట్లాడిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోండడంతో పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.రాజగోపాల్ రెడ్డి కాకుండా గంగిడి మనోహర్ రెడ్డి గానీ మరో ఒకరో పోటీలో ఉంటే ఆయన తో పాటు పార్టీ మారిన వారు బీజేపికి ఓటు వేస్తారో లేదోననే చర్చ జరుగుతుంది.

ఎంపీగా పోటీ చేయొచ్చు

రాజగోపాల్ రెడ్డి వచ్చే ఎన్నికలలో భువనగిరి ఎంపీగా పోటీ చేస్తారని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేయించకుండా భువనరిరి ఎంపీగా పోటీ చేయించాలని పార్టీ అధిష్టానం ఆలోచిస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. గతంలో ఎంపీగా గెలుపొందిన రాజగోపాల్ రెడ్డి ఎంపీ గా పోటీ చేయడం ద్వారా పార్లమెంటు నియోజక వర్గం పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో తన చరిష్మాను ఉపయోగించి ఎమ్మెల్యేలను గెలిపిస్తారని జాతీయ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.అందుకు రాజగోపాల్ రెడ్డి సానుకూలంగానే ఉన్నట్లు తెలుస్తుంది. మారో సారి బీజేపీ అధికారం లోకి వేస్తే కేంద్రంలో మంత్రి పదవి దక్కుతుందని ఆయన అనుచరులు భావిస్తున్నారు.



స్రవంతి జన్మదిన వేడుకలు మునుగోడు

నవతెలంగాణ- ఆలేరురూరల్

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పాల్వాయి స్రవంతి జన్మదిన వేడుకలను మండలంలోని షారాజీపేట యూత్ కాంగ్రెస్ భువనగిరి పార్లమెంటు జనరల్ సెక్రెటరీ శివశంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ..ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారిని శాలువతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో పుట్టల పరుషారం, కంతి మహేందర్, మురిగాడి ఉదయ్ కుమార్ ,ఐల లాలు ప్రసాద్ ,దుప్పటి సాయి, గండికోట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - అడ్డగుడూర్

మండల కేంద్రంలో భద్రఖాళీ తండ్రి పగిడపల్లి వీరాస్వామి బుధవారం వడ దెబ్బకు గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 1991-92 బ్యాచ్ పదోతరగతి మిత్రులు రూ.11 వేల దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం విద్యుత్ లైన్‌మెన్ బాలెంల దుర్గయ్య , అబ్కారి హెడ్ కానిస్టేబుల్ కొత్తకోట రాంసుభాష్ రెడ్డి అందజేశారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో పగిడా పల్లి విశ్వనాథం, వీరాస్వామి ,శివ పాల్గొన్నారు.స్థానిక సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య వీరాస్వామి పాల్గొన్నారు.

ఆలేరు అభివృద్ధి ప్రదాత సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఆలేరు అభివృద్ధి ప్రదాత ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అని ఆలేరు పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలేరు మున్సిపల్ మధిర గ్రామాలైన 6వవార్డు బహదూర్‌పేట్, 2వ వార్డు సాయి గూడెం లకు 24 గంటల విద్యుత్ సరఫరాని అందేలా చేయడం అభినందనీయని పేర్కొన్నారు. మున్సిపల్ లోకల్ కరెంటు లేదని రెండు వార్డులకు ఫీడర్లను మంజూరు చేయించడం పట్ల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కొన్ని పక్షాల నాయకులు దురుద్దేశంతో ఎమ్మెల్యే సునీతపై బురద జల్లాలని, దురుద్దేశంతో సొకబారు మాటలు మాట్లాడడం సరికాదని పేర్కొన్నారు.

కన్నీరు పెడుతున్న లప్ప నాయక్ తండా భూ నిర్వాసితులు

- ఓదార్చిన బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్టరూరల్: యాదగిరిగుట్ట మండలం లప్ప నాయక్ తండ గ్రామం బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణంలో ముంపునకు గురైంది.ఈ సందర్భంగా వారికి రావాల్సిన డబ్బులు, ఆర్అండ్ఆర్ ప్యాకేజి కోసం బస్వాపూర్ రిజర్వాయర్ కట్ట పైన సుమారు 35రోజులుగా నిరసన దీక్ష చేస్తున్నారు. గురువారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బీర్ల అయిలయ్య వారికి సంఘీభావం తెలిపారు. వారి కన్నీటి పర్యంతమైతే వారికి ధైర్యం ఇచ్చారు. మీకు రావాల్సిన డబ్బులు ప్యాకేజీ వచ్చేంతవరకు నేను కాంగ్రెస్ పార్టీ నుంచి పోరాటం చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపజేసి, ఇండ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉత్తర్వులిచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా అమలు చేయడం లేదని తండా వాసుల పరిస్థితి చూసి ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తర్వుల్లో పేర్కొన్న విధంగా దాతరుపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 294లో ఇళ్ల స్థలాలు కేటాయించి, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఒక్కో ఫ్యామిలీ కి రూ.7.61 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, మండల పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, సర్పంచ్ బుజ్జి శంకర్ నాయక్, ఇంజ నరేష్, గుడ్ల నరేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణతో నిర్మాణ రంగంలో మెళకువలు మెరుగైతాయి

• పలివాడ గ్రామ ఉపసర్పంచ్ కల్లూరి నగేష్



రామన్నపేట: శిక్షణతో నిర్మాణరంగంలో కార్మికులు మెళుకువలను మెరుగుపరచు కోవచ్చునని పల్లివాడ గ్రామ ఉపసర్పంచ్ కల్లూరి నగేష్ అన్నారు. గురువారం మండలంలోని పల్లివాడ గ్రామంలో నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్ ఉచిత శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో కల్లూరి నగేష్ ను అధికారి యాదగిరిరావును కార్మికులు ఘనంగా సత్కరించారు. అనంతరం నగేష్ మాట్లాడుతూ లేబర్ కార్డులను కార్మికులందరూ సద్విని యోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు కల్లూరి రేణుక, గట్టు నరసింహ, బైకాని నర్మదా నరసింహ, నాంపల్లి నరసింహ, గ్రామ నాయకులు కంబాలపల్లి మధు, కంభంపాటి నరసింహ, గ్రామ శిక్షణ శిబిరం సభ్యులు భాష బోయిన మత్స్యగిరి, మందా శ్రీను, కార్మికులు పాల్గొన్నారు.

పుస్తెలతాడు అపహరణ

వలిగొండ రూరల్: డాబాపై నిద్రిస్తున్న మహిళ మడలో పుస్తెలతాడును అపహరించిన సంఘటన బుధవారం రాత్రి చిత్తాపురం గ్రామంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన కొత్త అఖిల ,భర్త రాజు చిత్తాపురం గ్రామంలో తండ్రి ఇంటి వద్ద డాబాపై నిద్రిస్తున్న సమయంలోగుర్తు తెలియని వ్యక్తి మహిళ మెడలో నుంచి పుస్తెలతాడును ఎత్తుకెళ్లారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పెండ్యాల ప్రభాకర్ తెలిపారు.

ఆలేరు రెవెన్యూ డివిజన్‌ను వెంటనే ప్రకటించాలి

ఆలేరుటౌన్: ఆలేర్ రెవిన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేస్తునన్న రాష్ట్రం విషయం మరిచిందని వెంటనే ఆలేర్ రెవిన్యూ డివిజన్ ను ఏర్పాటు చేస్తూ ప్రకటన చేయాలని ఆలేరు మాజీ శాసనసభ్యులు , జెడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ గురువారం ఒక ప్రకటనలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆలేరు రెవెన్యూ డివిజన్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ప్రజలకు చెప్పి మూడు సంవత్సరాలు గడిచిపోతుందని పేర్కొన్నారు. ఆలేరు రెవిన్యూ డివిజన్ ఏర్పాటుకు అన్ని హంగులు పట్టణంలో ఉన్నాయని తలిపారు.

ఈద్గా ఏర్పాట్లు పూర్తి

భువనగిరి : రంజాన్ మాసం పురస్కరించుకొని అంజుమన్ ఇసాహుల్ ముస్లిమిన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లను మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు గురువారం పరిశీలించారు. అంజుమన్ కమిటీ ఎంఎ రహీం, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి కమిటీ సభ్యులు ఇక్బాల్ చౌదరి ఫరూక్. సాజిద్. ఎవి కిరణ్. ఎండి.అజీమ్ పాల్గొన్నారు

అనాజీపురంలో కంటి వెలుగు

భువనగిరి రూరల్ : మండలంలోని అనాజీపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, భువనగిరి జెడ్పీటీసీ సుబ్బురు బీరు మల్లయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిందన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ (సీపీఐ(ఎం) నాయకురాలు) ఎదునూరి హేమలత మల్లేశం, ఉపసర్పంచ్ మైలారం వెంకటేశ్, ఎంపీటీసీ గునుగుంట్ల కల్పన శ్రీనివాస్ గౌడ్, మండల వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యమిని, కాంచన, విజయ, క్యాంప్ కోఆర్డినేటర్ సురేష్, కస్తూరి, సబిత, సుగుణ, సాయి ప్రసన్న, వార్డు సభ్యులు, ఆశ కార్యకర్తలు పుష్ప, పద్మ మంగమ్మ రామతార, మంగ, పద్మ పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

భువనగిరిరూరల్ : టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా రాయగిరి సహృదయ అనాథవృద్ధ ఆశ్రమంలో ఆ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబోయిన రమేష్ యాదవ్, జిల్లా నాయకులు ఎలిమినేటి సుధాకర్ రెడ్డి, రేగు బీరప్ప, మండల ప్రధాన కార్యదర్శి ఎనబోయిన కనకేష్, ముదిరాజ్, కొండల్, మణికంఠ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ లెక్చరర్ సులోచన మృతి

రామన్నపేట: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంట్రాక్ట్ లెక్చరర్ గా పనిచేస్తున్న సులోచన గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆమె అకాల మృతి పట్ల కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు ప్రగాఢ సానుభూతిని, దిగ్భ్రాంతిని, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ నివాళులర్పించాం

ఆటో కార్మికులకు సంఘీభావం తెలిపిన బీర్ల అయిలయ్య

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

సీం కేసీఆర్, ఎఎమ్మెల్యే సునీతకు చిత్తశుద్ధి ఉంటే ఆటో కార్మికులను కొండపైకి అనుమతించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య డిమాండ్ చేశారు. గురువారం యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రశాంత్ నగర్,గణేష్ నగర్ యాదవ నగర్ కాంగ్రెస్ పార్టీ జోఢోయాత్ర కొనసాగింది.ఈ సందర్భంగా ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి అండగా ఉంటామని తెలిపారు..యాదగిరిగుట్టలో 390 రోజుల నుండి దీక్ష చేపడుతున్న ఆటో కార్మికుల వద్దకు వెళ్లి వారికి సంఘీభావం తెలిపారు.ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత,సీఎం కేసీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఆటో కార్మికులను కొండపైకి అనుమతించాలని దీక్షలో కూర్చుని డిమాండ్ చేశారు.దీనితోపాటు యాదగిరిగుట్ట అభివృద్ధిలో భాగంగా రోడ్లు వెడల్పు చేయడంతో లోటస్ టెంపుల్ పరిసర ప్రాంతల్లో ఉన్న కాలనీలు పూర్తిగా దయనీయంగా మారాయని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఈ కాలనీ వాసులకు సరైన మార్గాన్ని చూపిస్తామని తెలిపారు..ఈ హాత్ సే హాత్ జూడో యాత్రలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు బానిసలు కావద్దు : ఎస్ఐ

రామన్నపేట: విద్యార్థులు సోషల్ మీడియాకు బానిసలు కావద్దని, ఇష్టంతో బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అవరోదించాలని స్థానిక ఎస్ఐ ఎం.లక్ష్మయ్య అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులపై మీడియా ప్రభావం, ఆడపిల్లలపై లైంగిదాడులు, అరికట్టే మార్గాలు అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో వేధింపులు, మోసాలు, సామాజిక మాధ్యమాల ద్వారానే జరుగుతున్నాయన్నారు. సైబర్ క్రైమ్, రక్షణ చట్టాల పట్ల విద్యార్థులు అవగాహనతో ఉండాలన్నారు. క్రమశిక్షణతో చదివి ఉన్నతమైన స్థాయిలో నిలిస్తేనే కన్న తల్లిదండ్రుల కలలు నెరవేరడంతో పాటు మీరు మరింత ఉన్నతంగా జీవిస్తారన్నారు. ప్రపంచం వేగంగా దూసుకుపోతున్న తరుణంలో విద్యార్థుల ఆలోచనా, శ్రమ మరింత కఠినంగా, విస్తృతంగా ఉండాలన్నారు. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మేకల జలెందర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కమల, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, కేంద్ర కమిటీ సభ్యురాలు మెడబోయిన మమత, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, డీవైఎఫ్ఐ నాయకుడు మేడి మధుబాబు, ఇప్రలపల్లి మత్స్యగిరి, భూడిద మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

రాజాపేట: రాజాపేట లో మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ మండల నాయకులు డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి చిత్రపటానికి గురువారం పాలాభిషేకంచేశారు.. సుమారు 15 సంవత్సరాల తర్వాత డీసీసీబీ బ్రాంచ్ రాజాపేటకు రావడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ బ్యాంకు రావడం పట్ల రైతులకు సంబంధించిన రుణాల విషయములో యాదగిరి గుట్ట వరకు పోవడం తప్పుతుందని తద్వారా రైతులకు బ్యాంకు అందుబాటులోకి తేవడం రైతులకు ఇబ్బందులు తీరుతాయని తెలిపారు .ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి ,ఎంపీపీ గోపగాని బలమని యాదగిరి గౌడ్, ఆ పార్టీ మండల అధ్యక్షులు నాగిర్తి, రాజిరెడ్డి ,పార్టీ సెక్రటరీ జనరల్ సందిల , భాస్కర్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూడి వెంకట్రామిరెడ్డి, గౌటే లక్ష్మణ్.సట్టు తిరుమలేష్ ,బిల్లా శ్రీను, ల్లె సంతోష్ , పాండవుల బిక్షపతి, ఠాగూర్ ప్రమోద్ సింగ్, బొంగోని ఉప్పలయ్య, జెల్ల బిక్షపతి గౌడ్ ,గుంటి మధుసూదన్ రెడ్డి,, రేగు సిద్ధులు గుర్రం నరసింహులు, సంగి ఉపేందర్ ,బెడిద వీరేశం, మోత్కుపల్లి నవీన్, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

బొమ్మలరామారం : మండల లో చీకటిమామిడి గ్రామంలో బాలాజీ ఫంక్షన్ హాల్ శుక్రవారం ఏర్పాటు చేస్తున్న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని ఎంపీపీ సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ అన్నారు.శుక్రవారం ఉదయం 09:00 గంటలకు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్%డ% ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్ రెడ్డి, ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ %మీాజ% యాదవ రెడ్డి,డీసీసీబీ %ఋజాూదీ% వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షపయ్య,మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు కార్యక్రమానికి హాజరవుతున్నారు కావున, కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఒక ప్రకటన తెలిపారు.

నిరుద్యోగ భృతి ప్రకటించాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలు ఒకటైన నిరుద్యోగ భృతి వెంటనే ప్రకటించాలని కాంగ్రెస్ పట్టణ ఓబీసీ అధ్యక్షులు పోరాల్ల సతీష్ కుమార్ గురువారం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు . ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగులకు ఎన్నో ఆశలు కల్పించి, అడియాశలు చేశారన్నారు. గ్రూప్ వన్ ,టూ, త్రీ, ఫోర్ పరీక్షలు ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా నిర్వహించాలన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాల కారణంగా దేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగుల శాతం పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలనుప్రయివేటు రంగాలకు దారాదాత్తం చేయడం తగదన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వానికి పతనం తప్పదన్నారు.



రంజాన్ కిట్ల పంపిణీ

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మండలంలోని పలు గ్రామాలలో పైళ్ల ఫౌండేషన్ సౌజన్యంతో రంజాన్ సందర్భంగా ముస్లిం కుటుంబాలకు గురువారం రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగాం పాండు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గానే ఈ సంవత్సరం గ్రామాలలో పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని అనాజీపురం, నమాత్ పల్లి, నాగిరెడ్డిపల్లి, బొల్లెపల్లిగ్రామాలకు రంజాన్ కిట్లు అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సుబురు బీరు మల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, అనాజీ పురం సర్పంచ్ ఏదునూరి ప్రేమలత, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షురాలు గునుగుంట్లా కల్పన శ్రీనివాస్ గౌడ్, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జక్క కవిత రాఘవేందర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మెన్బలుగూరి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్, రైతు మండల కన్వీనర్ కంచి మల్లయ్య, కస్తూరి పాండు, సందెల సుధాకర్, ర్యాకల శ్రీనివాస్, కేశవరెడ్డి, సిలివేరు మధు, అతికం లక్ష్మీనారాయణ, నందనం సర్పంచ్ కడమంచి ప్రభాకర్, బొల్లెపల్లి సర్పంచ్ ఎం బుచ్చిరెడ్డి, ఎంపీటీసీ, గడ్డమీది చంద్రకళ వీరస్వామి గౌడ్ , మాజీ సర్పంచ్ అందే సత్యనారాయణ. ఏనుగు వెంకట్ రెడ్డి, జిట్టా కృష్ణారెడ్డి, బాల మల్లేష్, బొల్లెపల్లి అరవింద్, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాత్కా అశోక్, వనం రమేష్, పద్మయ్య రమేష్,పాశం మహేష్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

బండాలేమూరు బస్సును చౌటుప్పల్‌కు పొడిగింపు

నవతెలంగాణ -సంస్థాన్‌నారాయణపురం

ఇబ్రహీంపట్నం నుండి బండాలేమూరు మీదుగా నారాయణపురం వరకు వచ్చే బస్సును చౌటుప్పల్ వరకు పొడిగిసస్తునట్లు ఇబ్రహింపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ అశోక్ రాజు తెలిపారు.అలాగే నైటాల్ట్ చిళ్లపురంలో కాకుండా గట్టుప్పల్‌లో చేస్తున్నదన్నారు. ఈ సందర్భంగా బండలేమూరు మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ మాట్లాడుతూ గతంలో 5 ఏండ్లు నడిచి మధ్యలో రోడ్డు పాడవ్వడంతో మూడేండ్ల క్రితం ఆగిపోయిందన్నారు. ఇటీవల రోడ్డుకు మరమ్మతులు చేయడంతో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ను ఆర్టీసీ అధికారులను కలిసి బస్సును పునరుద్ధరించాలనికోరారు. మార్చి 1 వ తేదీన పునఃప్రారంభించారు. ఇబ్రహింపట్నం డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసులు, మాజి సర్పంచ్ పోచమోని కృష్ణ, ఆర్టీసీ అధికారులు సత్తయ్య, సదానందం లు బుదవారం ఆ రూటులో చౌటుప్పల్ వరకు పోయి రూటు పరిశీలన చేశారు.శుక్రవారం నుండి బండలేమూర్ మీదుగా నారాయణపురం వరకు వెళ్లే బస్సును చౌటుప్పల్ వరకు పొడిగిస్తున్నట్లు చెప్పారు. ఈ బస్సు ట్రిప్పులను సమయాలను గమనించి రాకపోకలు జరిపి ఆర్టీసీకి ఆదాయం వచ్చేలా చూడాలని కోరారు.



బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- సర్పంచ్ ప్రణీత జయచంద్ర రెడ్డి

నవతెలంగాణ- తుంగతుర్తి

బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని బండరామారం గ్రామ సర్పంచ్ ఉప్పునూతల ప్రణీత జయచందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బండరామారం గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ ఆధ్వర్యంలో సర్పంచ్ ఉప్పునూతల ప్రణీతజయచందర్ రెడ్డి అధ్యక్షతన గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీలో 15 మంది సభ్యులు ఉంటారు. 0 నుండి 18 సంవత్సరం లోపు పిల్లలకు ఎలాంటి సమస్య వచ్చిన ఈ కమిటీ సభ్యులు పిల్లల కోసం పని చేయాలన్నారు. జిల్లా బాలల పరిరక్షణ కౌన్సిలర్ శోభారాణి, లక్ష్మణ్మమాట్లాడుతూబాలల సమస్యలు,బాల కార్మికుల రక్షణచర్యలు,బాల్య వివాహాలపై అధికారుల బాధ్యతలు వివరించారు. చైల్డ్ హెల్ప్ లైన్1098 కాల్ చేసి సహాయ సహకారాలు తీసుకోవాలని తెలిపారు.బాలల పరిరక్షణ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పులుసు ఇందిరా ఉప్పులయ్య, గ్రామ ఎంపీటీసీ మద్ది నాగలక్ష్మి కృష్ణ, అంగన్వాడీ టీచర్ ఆకారపు పూలమ్మ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటలక్ష్మి, ఆశా వర్కర్ సరిత, గ్రామ ప్రజాప్రతినిదులు , అధికారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొనారు.



లాప్‌టాప్ సాధించిన అక్షయరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

జాతీయ స్థాయిలో జరిగిన ఐఎన్ టీఎస్ఓ పరీక్షలలో పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థి అక్షయ్‌రెడ్డి గురువారం అత్యుత్తమ ప్రతిభను కనబరిచి గ్రాండ్ ప్రైజ్ లాప్టాప్‌ను సాధించాడు. అలాగే కేశవ్, షేక్ సైఫా, అలాగే షేక్ అజ్మీర్, విద్యార్థులు మొదటి బహుమతి సాధించి ట్యాబ్‌లను గెలుపొందారు. గెలుపొందిన బహుమతులను డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీఏ ఆంజనేయులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రమీల శ్రీపతిరెడ్డి, డాక్టర్ సందీప్‌రెడ్డి, శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం మురళీకృష్ణ, ఆర్ఐ వెంకటేశ్వర్లు , ప్రిన్సిపాల్ గోపాలస్వామి ,శేషు బాబు ,వీరారెడ్డి, ఉపాధ్యాయులు ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మత సామరస్యానికి ప్రతీక రంజాన్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మత సామరస్యానికి రంజాన్ ప్రతీక అని ఎంపీపీ నెమ్మాది భిక్షం, జడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అన్నారు. మండల పరిధిలోని అనంతారం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగంధర్ ఆధ్వర్యంలో మంత్రి జగదీష్ రెడ్డి సొంత నిధులతో అందిస్తున్న తోఫా పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అన్ని విధాలుగా సేవలు అందిస్తున్న గొప్ప నాయకుడు మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షులు షేక్ మస్తాన్, పిఎసిఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతిపరందాములు, నాయకులు పొదిల నాగార్జున, దంతాల వెంకన్న, షఫీ, జానీ, విజయ్, పేర్ల శ్రీధర్ దాసరి శ్రీను, గంగారపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

హిందూ, ముస్లింల ఐక్యతకు సూర్యాపేట నిదర్శనం

- 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్

నవతెలంగాణ-సూర్యాపేట



సూర్యాపేట పట్టణం హిందూ ,ముస్లింల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందని 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్, ముస్లిం నాయకులు సయ్యద్ సలీం లు అన్నారు. గురువారం స్థానిక 45 వ వార్డులో రంజాన్ సందర్భంగా ముస్లింలకు బట్టలు పంపిణీ చేసే కార్యక్రమంలో వారు మాట్లాడారు. మంత్రి జగదీష్ రెడ్డి సారధ్యంలో అన్ని మతాల పండుగలను ప్రజలు చాలా సంతోషంగా, కలిసిమెలిసి జరుపుకుంటున్నారని తెలిపారు. ఐకమత్యంతో సోదరభావంతో కలసిమెలసి జీవించడం ఇక్కడి ప్రజల జీవన విధానమని వారు అన్నారు. మంత్రి పాలనలో సూర్యాపేట పట్టణం అన్నిరంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్నదని పేర్కొన్నారు. వార్డులో అన్ని మతాల పండుగలను ఎంతో ఉత్సాహంతో, ప్రజల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి క్రపాకర్‌లకు ఈ సందర్భంగా ప్రజలు అభినందనలు తెలిపారు. తన స్వంత ఖర్చులతో వార్డులోని ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ సందర్భంగా నూతన వస్త్రాలను వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు నూకల వెంకటరెడ్డి, వాంకుడోతు వెంకన్న, ముప్పారపు నాగేశ్వరరావు, గోపగాని గిరి, మల్లు వెంకటరామి రెడ్డి, రంగా రెడ్డి, కొండపల్లి లక్ష్మా రెడ్డి, యాదా కిరణ్, ఇస్మాయిల్, విద్యాసాగర్, కలకోట లక్ష్మయ్య, తెరటపల్లి సతీష్, బజ్జూరి శ్రీనివాస్, బెజగం ఫణి, మంచాల శ్రీనివాస్ గుప్త , కుక్కడపు సాలయ్య, భిక్షం, వెంకటేష్, కళ్యాణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో డీఎంహెచ్ఓ తనిఖీ



నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ కోటాచలం గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో వచ్చే వడగాడ్పుల వలన వచ్చే వడదెబ్బ గురించి వివరించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఉపాధి హామీ పథకం జరిగే ప్రదేశాలలో వడదెబ్బ గురించి వివరించి అవగాహన సదస్సులను నిర్వహించాలని ఆశాలకు సూచించారు. ఓఆర్ఎస్ పాకెట్స్ డిపో హోల్డర్‌లను ఏర్పాటు చేశామని, ఎవరన్నా వడదెబ్బకు గురైనట్లైతే వెంటనే ఓఆర్ఎస్ హోల్డర్లను సంప్రదించి ద్రావణం తీసుకుని సత్వర చికిత్స కొరకు పిహెచ్సి సంప్రదించాలని అన్నారు. ప్రతి మంగళవారం జరుగుతున్న ఆరోగ్య మహిళ విజయవంతముగా కొనసాగుతుందని, మండలంలోని మహిళల నుండి మంచి స్పందన వస్తుందని, మంత్రి భోజన వసతి కల్పించడం హర్షించదగ్గ విషయమన్నారు. పిహెచ్సిలో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేయటకు న్యూట్రిషన్ కిట్స్ గదిని ఏర్పాటు చేసినట్లు, మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో మీటింగ్ హాల్ నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్దంగా ఉండగా ఎంపీపీ నెమ్మాది భిక్షంతో కలిసి దానిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారి స్రవంతి, జిల్లా టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను దారదత్తం చేస్తున్న మోడీ

- బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపాలి
- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు అంజ్యానాయక్

నవతెలంగాణ-డిండి



దేశంలో ఉన్నటువంటి సంపదను మోడీ ప్రభుత్వం అంబానీ ఆదానీలకు అప్పజెప్పి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి కార్పొరేట్ వ్యక్తులకు కట్ట పెడుతూ ప్రజా వ్యతిరేక పాలనకు అవలంభిస్తుందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు రమావత్ అంజయ్య నాయక్ అన్నారు. గురువారం 5వ రోజు మోడీ హటావో దేశ్ కీ భచావో నినాదంతో సాగిన సిపిఐ ఇంటింటి ప్రచార యాత్ర గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థలను ధారాదత్తం చేస్తూ ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వము తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకట రమణ, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనొద్దీన్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి, మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, మండల సహాయ కార్యదర్శులు బొల్లె శైలేష్, తిప్పర్తి విజేందర్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో.. ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మెన్

నవతెలంగాణ-మాడుగులపల్లి



మండలంలోని తోపుచెర్ల గ్రామంలో రంజాన్ పర్వదిన సందర్భంగా ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ శాసనసభ్యులు భాస్కర్‌రావు తనయుడు, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ నల్లమోతు సిద్ధార్థ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శివశంకర్, ఆర్ఐ అక్తర్ అలీ, జడ్పి కోఆప్షన్ మోహన్ అలీ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వేములపల్లి జైరిపోతుల రాములు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య ఎంపీటీసీ కత్తి కనకారెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మారుతి వెంకటరెడ్డి, మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ జానిమియా, షేక్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-చిలుకూరు

11 కేవీ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని పోలేగూడెం గ్రామంలో రామినేని వీరబాబుకు చెందిన వరి పొలం వద్ద గల 11 కేవీ జాయింట్‌గా రెండు వైపులా జంక్షన్ పోలు వద్ద లూస్ వైరు కనెక్షన్ కొద్దిపాటి గాలికి కదిలి షార్ట్ సర్క్యూట్ జరిగి వరి పంట కాలిపోవడం జరిగిందన్నారు. ఆ పొలం వద్దకు బుధవారం సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పరామర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వెంటనే స్పందించడం వలన భారీ నష్టం జరగలేదని, జరిగిన దానికి వెంటనే రెవిన్యూ డిపార్ట్మెంట్ వారు స్పందించి అంచనా వేసి విద్యుత్ శాఖ నుంచి నష్టపరిహారం రైతుకు అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, పోలేన గూడెం గ్రామ శాఖ కార్యదర్శి బాదే నరసయ్య , కార్యవర్గ సభ్యులు తాళ్లూరి పెద్ద మల్లయ్య పాల్గొన్నారు.

శ్రీధర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని నాగార్జునసాగర్ హిల్ కాలనిలో బీజేపీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము రాందాస్ గురువారం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..కోటి కాంతుల చిరునవ్వులతో భగవంతుడు నీకు నిండు నూరేళ్ళు ఇవ్వాలని మనసారా కోరుకుంటునానని తెలిపారు.



మైనార్టీ సంక్షేమానికి పెద్ద పేట

నవతెలంగాణ-మునుగోడు

మైనార్టీ సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పెద్దపేట వేసిందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే తోఫాను ఆయన పంపిణీ చేశారు. ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ముస్లింల సంక్షేమాన్ని పట్టించుకోలేదని తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్, తాసిల్దార్ కృష్ణారెడ్డి, ఎంపీడీవో జానయ్య, సర్పంచ్ మిర్యాల వెంకన్న, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండా పురుషోత్తం రెడ్డి, ఎంపిటిసిలు బొడ్డు శ్రావణినాగరాజ్ గౌడ్ , ఈద నిర్మల శరత్ బాబు, ముస్లిం మత పెద్దలు ఎండి వాజిద్, సాజిద్, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, రావిరాల కుమారస్వామి ఐతగోని విజయ్,దుబ్బ రవి,పేరమళ్ల ప్రణయ్,తదితరులు పాల్గొన్నారు.

చిరుమర్తిని ఆశీర్వదించిన కేసీఆర్

నవతెలంగాణ- నకిరేకల్



నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తన జన్మదినం సందర్భంగా గురువారం ప్రగతి భవన్ లో సీఎం కేసీఆర్ ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు, ఈ సంధర్భంగా సీఎం కేసీఆర్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు నల్గొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి సీఎం కేసీఆర్‌ను కలిసారు.

చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలోని కనకదుర్గ సెంటర్‌లో నకిరేకల్ శాసనసభ్యులు సభ్యులు చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలు గురువారం మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని రాబోయే కాలంలో మరి ఎన్నో ఉన్నత పదవులు అనుభవించాలని ఆకాంక్షిస్తూ బర్త్‌డే కేకులు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జడల అది మల్లయ్య, మండల పార్టీ అధ్యక్షులు ఆవుల ఐలయ్య ,ఎంపీపీ కొలను సునీత వెంకటేశం ,జడ్పిటిసి సుంకర్ ధనమ్మ యాదగిరి, వైస్ చైర్మన్ కూరెల్ల లింగస్వామి, సింగల్ విండో వైస్ చైర్మెన్ మేండే సైదులు, కర్నాటి ఉప్పల్‌రెడ్డి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వనమ వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలు గురువారం కేతపల్లి మండల కేంద్రంలో, వివిధ గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు.ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు రక్తదానం చేశారు. భీమారం గ్రామంలో సర్పంచ్ బడుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మారం వెంకట్ రెడ్డి, నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, జడ్పిటిసి బొప్పని స్వర్ణరత , వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు, పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

శివనేనిగూడెంకు చెందిన నాగిళ్ల కృష్ణ ఇటీవల మృతి చెందారు. గురువారం విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆయన కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సాయం పంపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎద్దులపూరి క్రిష్ణ, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, నూతి సైదులు, అమరోజు నవీన్ కుమార్, కూరేళ్ల యాదయ్య, తడూరి చంద్రం, కోసనం అశోక్, అమరోజు మదన్, దగ్గుల సైదులుతదితరులు పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-చింతపల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం కృషి చేస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం చింతపల్లి మండలంలోని గొడుకొండ్ల గ్రామం వీటీ నగర్‌లో ముస్లింలకు రంజాన్ పండుగ సందర్భంగా మసీదులో స్వంత ఖర్చులతో ఆయన తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ మత సామరస్యానికి ప్రతీక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ చింతపల్లి మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, మైనారిటీ అధ్యక్షులు చాంద్ పాషా, గ్రామశాఖ అధ్యక్షులు ఆకుతోట నర్సింహ్మా, బీఆర్ఎస్ నాయకులు కొండూరు శ్రీనివాస్, ఓరుగంటి యాదయ్య, నాదిరి రమేష్, పూల యాదయ్య, అండేకార్ వెంకటేష్, కుంభం శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సిట్ నివేదికను బహిరంగపరచాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ సంఘటన పై జరిపిన సిట్ విచారణ నివేదికను బహిరంగపరచాలని, సీబీఐ చేత విచారణ జరిపించాలని ఏబీవీపీ నల్లగొండ జిల్లా కన్వీనర్ ఆవుల సంపత్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నల్లగొండ పట్టణంలోని ఏచూరి శ్రీనివాస్ స్మారక భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1200 వందల మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలపైన ఏర్పరచుకున్న తెలంగాణలో టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ జరిగి నెలరోజులు కావస్తున్న నేటికీ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో పలువురు ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆడపిల్లల పట్ల వివక్షతను నిర్మూలిద్దాం

నవతెలంగాణ-దేవరకొండ

ఆడపిల్లల పట్ల వివక్షత నిర్మూలించాలని ఐసీడీఎస్ ఏసీడీపీఓ ఖతిజా బేగం, మహిళా శక్తి కేంద్రం జిల్లా కోఆర్డినేటర్స్ సునీత, రీబాక, అన్నారు. గురువారం స్థానిక రైతు వేదిక భవనంలో మండలంలోని అంగన్వాడి టీచర్లకు, ఆశా వర్కర్లకు, భేటీ బచావో- బేటి పడావో కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఫోక్స్ చట్టం, వరకట్నం వేధింపులు, బాల్య వివాహాలు, హెల్ప్ లైన్ నెంబర్స్, ఆడపిల్లలపై వివక్షత నిర్మూలన, సుకన్య సమృద్ధి యోజన ,మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు ఎం. విజయలక్ష్మి, ఎన్. రాధా, డి. చిట్టెమ్మ, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి వార్షికోత్సవ ఆహ్వాన కరపత్ర ఆవిష్కరణ

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామం లో నాభి శిల (బొడ్రాయి) ముత్యాలమ్మ , మారమ్మ దేవతల పంచమ వార్షిక మహోత్సవాలు ఈ నెల 27వ తేదీ నుండి 30వ తేదీ వరకు వైభవంగా జరిపించేందుకు ప్రతిష్ట ఉత్సవ కమిటీ, గ్రామ పాలక మండలి ,మరియు గ్రామ పెద్దలు ఆహ్వాన కరపత్రంను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ దేవత దేవతల ఉత్సవాల్లో భక్త జనులందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు కేసీఆర్ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ



తెలంగాణలో ప్రతి గడపకు కేసిఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొండమల్లెపల్లి మండలం కొరొని తండాకు చెందిన 50మంది శాసన సభ్యులు రవీంద్ర కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన నాయకులకు గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే తమ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశానికే తెలంగాణ పథకాల ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమావత్ దాస్రు, రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, రమావత్ తులిసిరామ్, రమావత్ లాలు నాయక్, బొడ్డుపల్లి కృష్ణ, కొర్ర బీమానాయక్, శంకర్ నాయక్, ఇద్దయ్య హరికృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యానికి మద్దతు ధర ప్రకటించాలి

టీజేఎస్ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

రైతు పండించిన ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వము ఏర్పాటు చేసి వరి ధాన్యం లాగా కొనాలని తెలంగాణ జన సమితి నల్గొండ జిల్లా శాఖ డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, ఉపాధ్యక్షులు సాతీర్ యాదయ్య, కార్యదర్శులు వై పాపిరెడ్డి, పులి పాపయ్య, కిరణ్ కుమార్ ,విద్యార్థి జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దీరావత్ వీర నాయక్, తదితరులు పాల్గొన్నారు.

25న మిర్యాలగూడలో ప్రజా చైతన్య యాత్ర

- కరపత్రం ఆవిష్కరణలో బంటు వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మిర్యాలగూడ



బీజేపీ మతోన్మాదాన్ని ప్రజా వ్యతిరేక విధానాల్ని తిప్పికొడదాం... సమగ్ర అభివృద్ధికై... ప్రజా చైతన్య జీపు యాత్ర 25వ తేదీన మిర్యాలగూడలో సాగుతున్నట్లు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో కరపత్రన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కృష్ణ జలాల తెలంగాణ వాటా తేల్చాలని డిమాండ్ చేశారు. విభజన సమస్యలపై నల్లగొండ జిల్లాలో సీపీఐ జిల్లా నలుమూలల నుండి పాదయాత్రలు బైకు ర్యాలీలు జీపు యాత్రలు చేస్తూ ప్రజలను చైతన్యం చేస్తూ నిరంతరం శ్రామిక ప్రజల పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ మిర్యాలగూడలో ఈనెల 25వ తేదీన జీప్ జాత వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శిలు ఎండి. సయ్యద్, ధీరావత్ లింగా నాయక్, మండల సమితి సభ్యులు వలపట్ల వెంకన్న, గోగుల యాదగిరి, పసుపులేటి సోమయ్య, బంటు బుచ్చయ, అచ్చాలు, సైదులు, లింగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో గురువారం మహిళలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. వేసవిలో ఎండలు ఎక్కువగా ఉండటం వల్ల అనుకోకుండా జరిగే అగ్ని ప్రమాదాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని ఫైర్ సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్వీటి, కౌన్సిలర్ జయప్రకాష్ నారాయణ, ఫైర్ ఆఫీసర్ రాజు నాయక్, శ్రీనివాస్ రెడ్డి ,ముత్యాలు, నాగార్జున, సునీల్ బాబు, రమేష్, శ్రీను, కిరణ్, క్రీడాకారులు ,కళాకారులు ,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణంలోని చీమలగడ్డ నివాసి, పద్మశాలి సంఘం మాజీ సభ్యుడు దునుక సత్యనారాయణ వడ దెబ్బకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. గురువారం టీపీసీసీ మాజీ కార్యనిర్వాక కార్యదర్శి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం దహన సంస్కారం నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కేతేపల్లి మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్, నాయకులు ఎండి యూసుఫ్, దీకొండ ధనమ్మ , చెనగోని రాజశేఖర్‌గౌడ్, నర్సింగ్ మహేష్, వంటెపాక సతీష్, ధైద సురేష్ , చెరుపల్లి సైదులు, పశుపతి, పందిరి సతీష్, నల్లగొండ మహేష్, నల్లగొండ సాయి, పట్టేటి వెంకటేష్, మధు పాల్గొన్నారు.

జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-కేతపల్లి

టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశాలతో నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఇన్‌చార్జులుగా కేతేపల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డిని నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. గురువారం రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కమిటీ సభ్యులను వివిధ జిల్లాలకు ఇన్‌చార్జిలుగా నియమిస్తూ ఆదేశాలు జారీచేశారు. కిసాన్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తూ, పార్టీ అభ్యర్థులను గెలుపు కోసం సహకరిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి రాష్ట్ర తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి తెలిపారు. తన నియామకానికి సహకరించిన జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముదిరెడ్డి కోదండరెడ్డికి రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకేట అన్వేష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

డిగ్రీ స్థాయిలో అత్యధిక ఫలితాలు సాధిస్తున్న మహాత్మ జ్యోతిబాపూలే

నవతెలంగాణ-నాగార్జునసాగర్

మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ డిగ్రీ ఫలితాలను 19వ తేదీ సాయంత్రం విడుదల చేయగా ఆ ఫలితాలలో వివిధ గ్రూపులలో మహాత్మ జ్యోతిబాపూలే డిగ్రీ కళాశాల నల్లగొండ జిల్లాలో మొదటి స్థానంలో నిలిచారని ప్రిన్సిపాల్ రజనీకాంత్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎంపీసీ 8.16 ఉదయ్, ఎంపీసీఎస్ 9.04 సచిన్ సెకండ్ ర్యాంక్ లో నిలిచారని, బీ జెడ్ సి లో 8.72 కిషోర్, 8.72 సిహెచ్ రఘు, బి జెడ్ జి 8.72 మనోహర్ 8.72 జి సందీప్, బీకాం సి ఏ పి తరుణ్ 9.52 కాలేజ్ టాపర్ కామర్స్, బి. ఎబీ టి.యశ్వంత్ 8.92 ఉత్తమర్యాంకులు సంపాదించారని డిగ్రీ కళాశాల ఏటీపీ చంద్రశేఖర్ సంతోషం వ్యక్తం చేశారు. నాతోపాటు కలిసి కష్టపడి విద్యార్థులు జిల్లా స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.

దుస్తుల పంపిణి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ కాలనీలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో రంజాన్ పండగను పురష్కరించుకుని ముస్లిం సోదరులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముస్లింలు రంజాన్ మహాపర్వదినాన్ని సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఆర్షద్,ముస్లిం సోదరులు హబీబ్,షరీఫ్,హుస్సేన్,జబీన్, మక్సుద్ పాల్గొన్నారు.

జానారెడ్డిని పరామర్శించిన కొండేటి మల్లయ్య

నవతెలంగాణ-నకిరేకల్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సీడబ్ల్యూసీ మాజీ నేత కుందూరు జానారెడ్డిని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య గురువారం నాగార్జునసాగర్‌లోని ఆయన నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా జానారెడ్డి ఆరోగ్య పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. జానారెడ్డి ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జానారెడ్డికి వివరించారు. జానారెడ్డిని కలిసి పరామర్శించిన వారిలో టీపీసీసీ అధికార ప్రతినిధి సుంకరబోయిన నరసింహ, నాయకులు జతంగి వెంకట నర్సు, లింగాల వెంకన్న, డిసిసి కార్యదర్శి యాస కరుణాకర్‌రెడ్డి, పార్టీ మాజీ మండల అధ్యక్షులు రాచకొండ లింగయ్య, మాజీ ఎంపీటీసీ బడుగుల చంద్రశేఖర్ ఉన్నారు.

నవతెలంగాణ

'ఐఎంఆర్' వాహనాలను అడ్డగించిన రైతులు

● పొలాల నుంచి కంపెనీకి వెళ్లే దారి లేదంటూ ఆందోళన

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని పోలేపల్లి గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 240, 224 మధ్య భూముల్లో నుండి వెళ్తున్న ఐఎంఆర్ ఆగ్రోవెట్ కంపెని వాహనాలను సబంధిత భూమి రైతులు గురువారం అడ్డగించి ఆందోళన చేశారు. రైతులు పలకంటి నారయ్య, పడకంటి కృష్ణయ్య, పలకంటి బక్కయ్య, పలకంటి వీరమ్మ పడకంటి కృష్ణయ్య, పడకంటి యాదయ్య మొదలైన రైతుల భూముల నుండి అక్రమంగా కంపెనీ బండ్లు వెళ్లడం చాలా బాధాకరమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల పట్టా భూముల నుండి ఐఎంఆర్ కంపెనీకి దారి తహసీల్దార్, మండల ఆర్ఐ, సర్వేర్లు, కంపెనీకి అనుకూలంగా సర్వే రిపోర్ట్ (పంచనామా) వారి దారికి అనుమతి ఇచ్చినట్లు కంపెనీ యాజమాన్యం చెబుతున్నారని రైతులు తెలుపుతున్నారు. అయితే రైతులు ఇదివరకే మండల తహసీల్దార్ సర్వే నివేదికలో నెంబర్ 240, 224 మధ్యన నక్ష ప్రకారం ఎలాంటి కాలిబాట గానీ, ఎడ్ల బండి బాట గానీ, ఎలాంటి రహదారి లేదని నివేదికను సమర్పించినారని, కంపెనీ యాజమాన్యానికి చట్ట విరుద్ధంగా మండల తహసీల్దార్, ఆర్ఐ, సర్వేయర్లు కుమ్మక్కై కంపెనీ యాజమాన్యం చూపిన ప్రలోభాలకు లొంగి రైతుల భూములగుండా అక్రమంగా దారికి అనుమతులు ఇచ్చినట్టు చెబుతున్నారు. పోలీసుల చేత అక్రమ కేసులు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద పెద్ద ట్రక్కులతో కుళ్లిపోయిన కోళ్ల వ్యర్థాలు, ఎద్దుల బొక్కలు, చాపల వ్యర్థాలతో భరించలేని వాసన వస్తుందని పంట పొలాలు పూర్తిగా మాడిపోతున్నాయని, పొలాలకు వెళ్లే రైతులు వాసన తట్టుకోలేక రోగాల బారిన పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బొక్కల కంపెనీ, తౌడు కంపెనీల పై చర్య తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్, నల్లగొండ జిల్లా కలెక్టర్ తక్షణమే కంపెనీ అనుమతులు రద్దు చేయాలని రైతులు కోరుతున్నారు. రైతుల భూముల నుండి అర్ధరాత్రి వేళ కంపెనీ బండ్లు వెళ్లడంతో తమ పంటలు పూర్తిగా ఈ సంవత్సరం మొత్తం పంట వేయకుండా అయిపోయిందని రైతులు ఆవేదన చెందుతున్నారు.



మాకు న్యాయం చేయండి

పడకంటి కృష్ణయ్య(రైతు)

రంగారెడ్డి జిల్లాలో ఉన్న కంపెనీకి నల్లగొండ జిల్లా చింతపల్లి మండల భూముల నుండి ఎవరి ప్రమేయం లేకుండా రోడ్డు ఎలా వేస్తారు. తక్షణమే మా భూములు మాకు ఇప్పించి, వ్యర్థాలతో తయారవుతున్న నూనె కంపెనీలను మూసివేసి మాకు న్యాయం చేయాలి

కుటుంబాలు రోడ్డునపడుతున్నాయి

పడకంటి నారయ్య(రైతు)

ఎన్నో సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్నాం. భూమిలో నుండి అక్రమంగా కంపెనీలకు రోడ్డు వేసి, సాగు చేస్తున్న భూమిని కంపెనీ బడా నాయకుల కారణంగా మా కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయి.

రైతుల గోస పట్టించుకోని ప్రభుత్వం

నవతెలంగాణ-మిర్యాలగూడ

రైతుల గోస రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ ఆరోపించారు. మిర్యాలగూడ మార్కెట్ యార్డును గురువారం ఆయన సందర్శించారు. ధాన్యం కొనుగోళ్ల జరగక ఇబ్బంది పడుతున్న రైతుల వద్దకు వెళ్లి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. మండుటెండలో ఇబ్బంది పడుతున్న రైతులకు పుచ్చ పండ్లను పంచిపెట్టారు. ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి కాంటాలను పెంచి రైతుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని, రైతుల సమస్యల పరిష్కారం కొరకే తాను చొక్కా విప్పి నిరసన వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ, సూర్యపేట జిల్లాలోని విద్యార్థులకు ఒడిస్సా రాష్ట్రంలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బర్ల కళాశాల ఆధ్వర్యంలో హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్ టెక్నాలజీలో మూడు సంవత్సరాల డిప్లమా కోర్సులు కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జౌళిశాఖ సహాయ సంచాలకులు ఎస్. ద్వారక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులై, 15 నుండి 23 సంవత్సరాల వయసు గలవారు, బీసీ లేదా జనరల్ కేటగిరీకి చెందిన వారు ప్రిన్సిపల్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ వెంకటగిరి-524132. చిరునామాకు జూన్ 10వ తేదీలోపు దరఖాస్తులను పంపాలని తెలిపారు.

గ్రామాలలో కొత్త పనులను గుర్తించాలి


నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రతి గ్రామపంచాయతీలో కొత్త పనులు గుర్తించి, అంచనాలు తయారు చేసుకోవాలని ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి కోరారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి గ్రామపంచాయతీలో ప్రతి రోజు 150 కూలీలతో పని చేయించాలని, ప్రతి వర్క్ సైట్కి ఎన్ఎంఎంఎస్ హాజరు 100శాతం క్యప్చర్ చేయించాలన్నారు. కాంపోస్ట్ షెడ్ లో కాంపోస్ట్ మేకింగ్ ఒక్క వారంలో పూర్తి చేయాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో క్రీడా ప్రాంగణ స్థలాలు ఎంపిక చేసి అంచనాలు తయారు చేసి పనులను త్వరగా పూర్తి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల్లోని తదితర సమస్యలు వాటి నివారణకు కావాల్సిన చర్యలను వివరించారు. ఈ సమావేశంలో ఎంపీఓ టీ. వీరారెడ్డి, ఇన్చార్జి ఏపీఓ కళావతి, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్కు కావాల్సిన ఏర్పాట్లు చేయాలి

● మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణ చారి

నవతెలంగాణ-నల్లగొండ



రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద కావలసిన అన్ని ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కే.వీ. రామణాచారి సంబంధిత అధికారులు, సిబ్బందికి సూచించారు. గురువారం నల్లగొండ పట్టణంలోని ఈద్గా, మసీదుల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. కావలసిన త్రాగునీరు, విద్యుత్ లైట్లు, పెయింటింగ్ తదితర పనులను త్వరగా పూర్తిచేసి సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ అశోక్, నరసింహారెడ్డి, ఏసీపీ నాగిరెడ్డి, ఏఈ ప్రవీణ్, జేపీఓ ఖాదర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు మూర్తుజా, శంకర్, హరితహారం, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతిక్షణం ప్రజా సంక్షేమం కోసమే తపన

● జిల్లా అభివృద్ధి కోసం ఎనలేని కృషి

● చంద్రబాబు పుట్టినరోజు వేడుకల్లో పలువురు నాయకులు

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



టీడీపీ జాతీయ అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన 50 సంవత్సరాల రాజకీయ జీవితంలో ప్రతిక్షణం ప్రజా సంక్షేమం కోసమే తపన పడ్డారని టీడీపీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తుమ్మల మధుసూదన్రెడ్డి అన్నారు. గురువారం చంద్రబాబు 73వ పుట్టినరోజు సందర్భంగా జిల్లా కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పానగల్లో గల చారుమతి చైల్డ్ కేర్ సెంటర్లో అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధి పనులను, సేవలను వివరించారు. అనంతరం నల్లగొండ నియోజక వర్గ కోఆర్డినేటర్ ఎల్వి యాదవ్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా అభివృద్ధికి చంద్రబాబు చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు.ప్రస్తుతతరంలో యువత మరొకసారి చంద్రబాబు నాయకత్వాన్ని కోరుకుంటుందని ఆ దిశగా తమ వెంట నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కసిరెడ్డి శేఖర్రెడ్డి, ఆకునూరి సత్యనారాయణ, కూరెళ్ల విజయ్ కుమార్, గోగుల నాగరాజు,కూరం లింగయ్య, బక్కతొళ్ల ఇస్తారి,తేలు రవి,కాంచనపల్లి క్రాంతి కుమార్, కొండేటి దయాకర్,దాడి మధుసూదన్రెడ్డి, వీర్ల పరమేష్,తులం సత్తయ్య, అనిత, శంకర్, శ్రీను, స్వరాజ్, పుల్కారం సహదేవ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యా సేవా రత్నా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం

నవతెలంగాణ-చండూర్

ట్రస్మా ఆధ్వర్యంలో ఈనెల 26 న చేపట్టనున్న "విద్యా సదస్సు"లో నిర్వహించనున్న 2022- 23 విద్యాసేవా రత్న అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంను జయప్రదం చేయాలని ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు సూచించారు. గురువారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థలలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ నాయకుల జయంతి ఉత్సవాలలో భాగంగా విద్యా సదస్సు, భారత రాజ్యాంగ పుస్తకాల పంపిణీ, ట్రస్మా క్యాలెండర్ ఆవిష్కరణతో పాటు, నల్లగొండ జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలలో 2022- 23 విద్యా సంవత్సరంలో పనిచేసే ఉపాధ్యాయులలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి జిల్లా కేంద్రంలోని హోటల్ మనోరమలో ఈనెల 26న సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుంతకండ్ల జగదీశ్రెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి, ఆర్టిఓ సురేష్ రెడ్డి, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు కందాల పాపిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి. రావు, కోశాధికారి మట్ట చెన్నయ్య గౌడ్, నలగొండ పట్టణ అధ్యక్షుడు ఎం.డి. అజీజ్, గంట్ల అనంతరెడ్డి, పుచ్చకాయలు వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు తనిఖీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మండలంలోని తడకమళ్ల గ్రామంలో జరుగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని గురువారం జిల్లా అడిషనల్ కలెక్టర్ ఖుష్బు గుప్తా ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. శిబిరంలో సౌకర్యాలు ఆరా తీశారు. భోజన ఏర్పాట్లు, బిల్లులు మంజూరు తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. శిబిరాలకు వచ్చే వారిపట్ల ఆదరణ చూపి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. కంటి పరీక్షల సంఖ్యను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య, కంటి వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-చండూర్

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం సాదాసీదాగా సర్వసభ్య సమావేశం ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్ అధ్యక్షతన జరిగింది. పలు గ్రామాలలో విద్యుత్ స్తంభాలు, వీధిలైట్ల సమస్యలు ఆయా గ్రామాల సర్పంచులు సభ దృష్టికి తీసుకువచ్చారు. చామలపల్లి సర్పంచ్ ఎర్రన్న తమ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు చేపట్టిన బిల్లు వెంటనే చెల్లించాలని సభలో కోరారు. గట్టుపల్ సర్పంచ్ కుమారి రోజాతమ గ్రామంలో ఫార్మా కంపెనీ నిర్మాణ పనులకు నిలిపివేయాలని, రాత్రి సమయంలో పనులు జరుగుతున్నాయని నిర్మాణ పనులను నిలిపివేయాలని తీర్మానం చేయాలని సభలో కోరారు. ఎంపీపీ పల్లె కళ్యాణి, ఎంపీడీవో యాకోబ్ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో నీటి సమస్యలు తలెత్తకుండా గ్రామాల్లో సర్పంచులు చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఉపాధి కూలీలు ఉదయం 8 గంటలకే పనులకు వెళ్లాలని, తిరిగి 12 గంటల 30 నిమిషాలకు రావాల్సి ఉందన్నారు. వేసవి కాలంలో ఎండ,వేడి ఉన్నందున వడదెబ్బకు గురికాకుండా పలు జాగ్రత్తలు,సూచనలు పాటించాలన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సర్వసభ్య సమావేశానికి హాజరుకానందున ఏమి తీర్మానాలు చేయలేదు . సమావేశాన్ని కూడా త్వరగా ముగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఒకటవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

విద్యా సంవత్సరం 2023 - 24 సంబంధించి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ఒకటవ తరగతి డే స్కాలర్ ప్రవేశాల కోసం గిరిజన విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి(డిటిడిఓ) రాజ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుండి ఈ నెల 29 సాయంత్రం 5 గంటలలోపు గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం నల్లగొండ నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మే 3వ తేదీన ఉదయం 11 గంటలకు లాటరీ పద్ధతిన విద్యార్థుల ఎంపిక చేపడుతుందని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకోవలసిన విద్యార్థులు 1 జనవరి 2017 నుండి 31 డిసెంబర్ 2017 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో 1,50,000 రూపాయలు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల లోపు ఉండాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9515181080ని సంప్రదించాలని సూచించారు.

సర్వాయి పాపన్న విగ్రహానికి ఆర్థిక విరాళం

నవతెలంగాణ-నకిరేకల్

శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో ప్రతిష్టించనున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి చంద్రం ఫౌండేషన్ చైర్మెన్, తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ తండు సైదులు గౌడ్ రూ. ఒక లక్ష విరాళం ప్రకటించాడు. అనంతరం వల్లాల గౌడ సంఘం సోదరులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వల్లాల ఎంపిటిసి మాదగోని కవిత రామలింగం, మాజీ సర్పంచ్ లు కట్టగూరి యాదగిరి , బొడిగె వెంకటేశ్వర్లు, వల్లాల గౌడ సంఘం అధ్యక్షులు కట్టగూరి శ్రీను, పాల సొసైటీ మాజీ చైర్మన్ మాదగోని ప్రశాంత్ , వార్డు సభ్యులు మాదగోని శివరాణి నాగయ్య , గౌడ సంఘం సభ్యులు భూపతి వెంకటేశ్వర్లు, మాదగోని సైదులు తదితరలుఉ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బరిశెట్టి ముత్యాలు మరణించారు. గురువారం విషయం తెలుసుకున్న నాంపల్లి మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదోడ్ల రవిందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఏడుదోడ్ల ప్రభాకర్‌రెడ్డి ముత్యాలు మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల కోసం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు స్థానిక ఎంపీటీసీ బెక్కం రమేష్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్‌లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా నాయకుడు యాదగిరిరెడ్డి

నవతెలంగాణ-మునుగోడు



బ్రిటిష్ పాలనలో స్వాతంత్ర ఉద్యమంలో తనదైన పాత్ర పోషించి అనాదికాలం ప్రజాసేవకే అంకితమైన ప్రజానాయకుడు మాజీ ఎంపీపీ, స్వతంత్ర సమరయోధుడు మాదిరెడ్డి యాదగిరిరెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు బుధవారం సాయంత్రం మృతి చెందారు. గురువారం స్వగృహం మునుగోడు మండలంలోని కొరటికల్‌లో ఆయన భౌతిక కాయానికి మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పల్లె రవికుమార్, ఏఐటియుసి సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొరటికల్ గ్రామంలోని ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో 28 సంవత్సరాలు సర్పంచిగా సేవలందించి మునుగోడు మండల తొలి ఎంపీపీగా ఎన్నికై మండల అభివృద్ధి కోసం కృషి చేసిన యాదగిరిరెడ్డి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. నివాళు లర్పించిన వారిలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండా పురుషోత్తంరెడ్డి, ఉపాధ్యక్షుడు మందుల సత్యం, గ్రామ సర్పంచ్ వల్లూరి పద్మ లింగయ్య, ఎంపిటిసి మిరియాల లక్ష్మమ్మ బీరప్ప, ఉపసర్పంచ్ ఎల్లంకి యాదగిరి జిల్లా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు లాల్ బహదూర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సురిగి నరసింహగౌడ్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు దండు యాదయ్య మార్కెట్ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న తోటి సిబ్బంది

నవతెలంగాణ-నల్లగొండ

జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆర్మడ్ రిజర్వడ్ విభాగంలో 2018 బ్యాచ్‌కి చెందిన కానిస్టేబుల్ గోలి నవీన్ గత కొంత కాలంగా కిడ్నీల సమస్యతో బాధపడుతూ సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ నందు డయాలసిస్ చికిత్స తీసుకుంటున్నారు. ఇతనికి కిడ్నీ చికిత్స కోసం సుమారు 50 నుండి 60 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపారు. నవీన్‌తో పాటు అర్మడ్ రిజర్వడ్ విభాగంలో పనిచేస్తున్న తనతోటి సిబ్బంది అందరూ కలిసి మానవత్వంతో కానిస్టేబుల్ నవీన్‌కి 65 వేల రూపాయలు గురువారం తన తల్లితండ్రులకి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ అడ్మిన్ నరసింహ చారి, వెల్ఫేర్ ఆర్ఐ స్పర్జన్ రాజ్, ఆర్ఎస్ఐలు కళ్యాణ్ రాజ్, మమత, శ్రావణి, ఏ.ఆర్.యస్.ఐ చిన్నబాబు, హెడ్ కానిస్టేబుల్ హఫీజ్, యాదగిరి, కానిస్టేబుల్స్ కిషన్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం

నవతెలంగాణ-నల్లగొండ రూరల్

నల్లగొండ మున్సిపాలిటీ 14 వార్డ్ మర్రిగూడెంకి చెందిన వంగూరి అంజమ్మ అనారోగ్య సమస్యతో మరణించారు. గురువారం విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మెన్ పిల్లి రామరాజుయాదవ్ ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ శంకరయ్య, బొజ్జ దేవయ్య, యాదయ్య, బీపంగి చంటి, బొజ్జ వెంకన్న, యాదయ్య మల్లేష్, బొజ్జ సుధాకర్, రవి, యాదగిరి, ఉపేందర్, మధుసూదన్, జలంధర్, లింగస్వామి, కత్తుల బూపతి, ముతేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-నాంపల్లి



రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నాంపల్లి మండల కేంద్రంలోని ముస్లింల ప్రార్థన మందిరం వద్ద బీఆర్ఎస్ నాయకులు ముస్లిం సోదరులకు గురువారం ఇఫ్తార్ బిందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నాంపల్లి మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు గజ్జల శివారెడ్డి ఇట్టం వెంకట్ రెడ్డి, శీలం జగన్మోహన్ రెడ్డి, ఎస్.కె చాంద్ పాషా, టిప్పు సుల్తాన్, షరుపుద్దిన్, కుంభం చరణ్ రెడ్డి, గాదేపాక వేలాద్రి, ఎదుల్ల యాదగిరి, ఈద శేఖర్, ఎదుళ్ళ రాములు, గాదపాక రమేష్, ఎదుల్ల వెంకటేశ్వర్లు, గౌరు కిరణ్, గంజి సంజీవ, కోరె నాగేష్, సైదులు, శివ, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రైతు పండించిన ప్రతి గింజ కొంటాం

- భారతదేశానికి అన్నపూర్ణగా తెలంగాణ
- ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

నవతెలంగాణ-డిండి



రైతు పండించిన ప్రతి గింజ కొంటామని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం డిండి మండలం రమంతపురం, తవక్లపురం, డిండి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ చేపట్టిన సంస్కరణలు, పథకాల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం పండుగలా మారిందన్నారు. భారతదేశానికి అన్నపూర్ణ రాష్ట్రంగా తెలంగాణ మారింది అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్ రావు, రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు, పిఎసిఎస్ చైర్మన్లు తూం నాగార్జున్ రెడ్డి, మాధవరం శ్రీనివాస్ రావు, వైస్ ఎంపీపీ గోరేటి పుల్లమ్మ, సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న, మల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, విష్ణు, గెరమోని శ్రీనివాస్, బొడ్డుపల్లి సంజీవ, వెంకటయ్య, కృష్ణయ్య, శ్రీనివాస్ గౌడ్, ఈశ్వరయ్య, తిరపతయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం విశేష కృషి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ముస్లింలకు డిండి పట్టణంలోని షాదీఖానాలో తోఫాలను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ డిఓ గోపిరాం, ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్‌రావు, రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్లు తుం నాగార్జున్ రెడ్డి, మాధవరం శ్రీనివాస్ రావు, వైస్ ఎంపీపీ గోరేటి పుల్లమ్మ, సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లయ్యామల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, తదితరలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రి, కొడుకు మృతి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణ శివారులో గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకులు మృతి చెందిన ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా కొత్తగూడెం ప్రాంతంలోని రుద్రంపూర్ మార్కెట్ ఏరియాలో నివాసముంటున్న కుసుమ మల్లేష్ (59) తన కుమారుడు అవినాష్ (34) తో కలిసి ఉద్యోగం కోసమని హైదరాబాదు వెళ్తున్నారు. ఈ క్రమంలో శిరోంచ రేణిగుంట జాతీయ రహదారిపై నకిరేకల్ శివారులో ఉన్న కల్వర్టును వేగంగా ఢీ కొట్టిన ప్రమాదంలో కుమారుడు అవినాష్ అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న మల్లేష్ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. తండ్రి కొడుకుల మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఎస్ఐ గోపికృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ డీలర్‌పై 6ఏ కేసు నమోదు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మండలంలోని యాదగిరిపల్లి గ్రామానికి చెందిన రేషన్ డీలర్‌పై 6 ఏ కేసు నమోదు చేశారు. రేషన్ డీలర్ బడుగుల లింగయ్య షాప్ నెంబర్ 13 ను విజిలెన్స్, సివిల్ సప్లై అధికారులు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బియ్యం నిల్వలను పరిశీలించారు. 10.74 క్వింటాళ్ల బియ్యం అధికంగా ఉన్నట్లు గుర్తించారు. డీలర్ బడుగుల లింగయ్యపై 6 ఏ కేసు నమోదు చేసి, స్టాక్‌ను పక్కనే ఉన్న షాప్ నెంబర్ 14 బంటు లక్ష్మయ్యకు అప్పగించారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజా పంపిణీ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సీఐ మహేష్, ఎస్ఐ గౌస్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీలో స్టూడెంట్ వర్సెస్ లెక్చరర్స్

- ఆధ్యాపకుని పై చేయి చేసుకున్న విద్యార్థినీ తల్లిదండ్రులు
- ధర్నా చేసిన ఆధ్యాపకులు
- స్టేషన్ కు చేరిన పంచాయతీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలలో రెండు రోజుల క్రితం ఓ విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించాడని ఆరోపిస్తూ ఓ గణిత ఆధ్యాపకునిపై విద్యార్థిని తల్లిదండ్రులు చేయి చేసుకున్నారు. ఆగ్రహించిన ఆధ్యాపకులు టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పాటు అకారణంగా దాడి చేశారని నిరసిస్తూ...విధులు బహిష్కరించి గురువారం కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆధ్యాపకులు తెలిపిన వివరాల ప్రకారం బీఎస్సీ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న నలుగురు విద్యార్థినిలు తరగతి గదిలో పాఠాలు వినకుండా సెల్ ఫోన్‌లో చాట్ చేస్తూ తరగతిలో బోధనకు ఆటంకం కలిగిస్తున్నారని గ్రహించిన గణిత అధ్యాపకుడు సదరు నలుగురు విద్యార్థులను తరగతి గది నుండి బయటకి పంపి వేసి రెండు రోజులుగా క్లాసుకు రానివ్వలేదు. అనంతరం విద్యార్థులు క్షమించమని వేడుకొంటూ ఇకనుండి పాఠాలు సరిగ్గా వింటామని లిఖితపూర్వకంగా ఆధ్యాపకునికి లేఖ రాసి ఇవ్వడంతో విద్యార్థినీలను తరగతి గదిలోకి అనుమతి ఇచ్చారు. అయితే నలుగురు విద్యార్థునిల్లో ఓ విద్యార్థిని మనోవేదనకు గురై ఇంట్లో చెప్పడంతో ఆగ్రహించిన విద్యార్థిని తల్లిదండ్రులు కళాశాలకు రావడంతోనే ఆధ్యాపకునుపై చేయి చేసుకున్నారు. దీంతో కళాశాలలోని ఆధ్యాపకులు ఆగ్రహానికి గురయ్యారు. ఎలాంటి విషయమైనా ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేయాలే తప్ప విషయాన్ని తెలుసుకోకుండా భౌతికంగా దాడి చేయడం సరైనది కాదని తరగతులను బహిష్కరించి కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. చివరకు ఇటు ఆధ్యాపకులు..అటు విద్యార్థుల గొడవ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరింది. పోలీసులు గురువులు..శిష్యులకు ఎలాంటి పాఠం చెప్పి రాజీ కుదుర్చుతారో వేచి చూడాల్సి ఉంది.



కేసీఆర్ రైతుల పక్షపాతి

నవతెలంగాణ-చండూర్

సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం చండూరు మండలం రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డు, కస్తాల గ్రామంలో, కొండాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతును రాజును చేయడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయకున్నా రైతులకు గిట్టుబాటు ధర అందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సహకార సంఘం చైర్మెన్ కోడి సుష్మ వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మెన్ గుర్రం మాధవి వెంకట్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు కోడి వెంకన్న, కౌన్సిలర్ తోకల వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



ఆపరేషన్ థియేటర్‌కు మరమ్మత్తులు చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ ప్రభుత్వ ఆస్పత్రిలో అగ్ని ప్రమాదం జరిగిన ఆపరేషన్ థియేటర్‌ను యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వహక కార్యదర్శి దైద రవీందర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రభుత్వాసుపత్రిని సందర్శించి అగ్గి ప్రమాదం జరిగిన ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదంలో ఏసీ, బీపీ మిషన్, ఆపరేషన్ పరికరాలు కాలిపోవడం బాధాకరమన్నారు. ఆసుపత్రి అడ్వైజర్ కమిటీ చైర్మన్ ఆసుపత్రిని సందర్శించి సమీక్ష చేయకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వాసుపత్రిని స్థానిక ఎమ్మెల్యే సందర్శించి రోగుల ఇబ్బందులను తొలగించాలని, ఆసుపత్రి పై నిర్లక్ష్య వైఖరి విడనాడాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కేతేపల్లి మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్, నాయకులు ఎండి. యూసుఫ్, దీకొండ ధనమ్మ, చెనగోని రాజశేఖర్‌గౌడ్, నర్సింగ్ మహేష్, వంటెపాక సతీష్, దైద సురేష్, చెరుపల్లి సైదులు, పశుపతి, పందిరి సతీష్ , నల్లగొండ మహేష్, నల్లగొండ సాయి, పట్టేటి వెంకటేష్ పాల్గొన్నారు.